1St Year Happy Work Anniversary.

షణ్ముఖ

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152

Good for Health
Best for Readers
THE POWER OF RK PEN

సంపుటి : 2 సంచిక : 196 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ మంగళవారం 10 జూన్ 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 196 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Tuesday 10 June 2025 PAGES : 8 PRICE : 3/-

# ఒక్కొక్క కార్యాలయానికి రూ.10 లక్షలు ఇస్తాం



- స్వర్ణాంధ్ర-2047 విజన్ అమలుకు సీఎం చంద్రబాబు శ్రీకారం
- 26 జిల్లా, 175 నియోజకవర్గాల్లో విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ల ఏర్పాటు
- ప్రతి యూనిట్ నిర్వహణకు రూ.10 లక్షలు కేటాయింపు
- నియోజకవర్గ యూనిట్‌కు ఎమ్మెల్యే ఛైర్మన్‌గా 9 మంది సభ్యులతో బృందం
- వచ్చే రెండేళ్లలో భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అవుతుందని సీఎం ధీమా
- ఆగస్టు 15 నాటికి 15 లక్షల బంగారు కుటుంబాల దత్తత లక్ష్యం

(షణ్ముఖ వెలుగు, అమరావతి, జూన్ 09)

స్వర్ణాంధ్ర-2047' లక్ష్య సాధన దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక ముందడుగు వేశారు. రాష్ట్రంలోని 26 జిల్లాలు, 175 నియోజకవర్గ కేంద్రాల్లో 'విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్' కార్యాలయాలను సోమవారం సచివాలయం -మిగతా 2లో

## పిఠాపురంలో నిరుద్యోగులకు పవన్ కల్యాణ్ గుడ్ న్యూస్ ..

**ప్రతి మూడు నెలలకు ఒకసారి పిఠాపురంలో ఉద్యోగమేళ నిర్వహిస్తామన్న పవన్ కల్యాణ్**
**325 మంది ఎలక్ట్రీషియన్లకు సేఫ్టీ కిట్లను అందజేసిన పవన్ కల్యాణ్**
**ఎలక్ట్రీషియన్లు కచ్చితంగా రక్షణ పరికరాలు వాడాలని సూచించిన పవన్**

(షణ్ముఖ వెలుగు, అమరావతి, జూన్ 09)

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తాను ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గ యువతకు శుభవార్త తెలిపారు. పిఠాపురంలో ప్రతి మూడు నెలలకు ఒకసారి ఉద్యోగ మేళా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో పిఠాపురానికి చెందిన 325 మంది ప్రైవేటు ఎలక్ట్రీషియన్లతో నిన్న ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారికి సేఫ్టీ కిట్లు పంపిణీ చేశారు. విద్యుత్ పనులు చేసే సమయంలో ఎలక్ట్రీషియన్లు తప్పనిసరిగా రక్షణ పరికరాలు వాడాలని సూచించారు.మల్లం గ్రామంలో దళిత సామాజికవర్గానికి చెందిన పల్లపు సురేశ్ అనే ఎలక్ట్రీషియన్ విద్యుదాఘాతానికి గురై మృతి చెందడం తనను కలచివేసిందన్నారు. ఈ ఘటన గ్రామంలో స్పర్థలకు దారితీసిందని, రాజకీయ లబ్ధి కోసం ఆలోచించేవారు ఇలాంటి గొడవలను -మిగతా 2లో



## రూ.2 వేల కోట్ల కుంభకోణం.. విచారణకు మనీశ్ సిసోదియా గైర్హాజరు

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జూన్ 09)

దేశరాజధాని దిల్లీలోని పాఠశాల భవనాలు, తరగతి గదుల నిర్మాణాల్లో రూ. 2 వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారంటూ గత ప్రభుత్వంలో మంత్రులుగా ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ సీనియర్ నేతలు మనీశ్ సిసోదియా, సత్యేందర్ జైన్ లపై కేసులు నమోదైన సంగతి తెలిసిందే. ఈ కేసు విచారణ నిమిత్తం అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) వారికి సమన్లు జారీ చేసింది. అయితే, ఈ విచారణకు దిల్లీ మాజీ డిప్యూటీ సీఎం సిసోదియా గైర్హాజరయ్యారు. ఈ విషయాన్ని ఏసీబీ అధికార వర్గాలు వెల్లడించాయి.

ఈ కేసులో సోమవారం ఆయన అవినీతి నిరోధక శాఖ ఎదుట హాజరవ్వాల్సి ఉండగా.. సిసోదియా ఈరోజు విచారణకు రాలేరని ఆయన తరఫున న్యాయవాది తెలిపినట్లు ఏసీబీ వర్గాలు పేర్కొన్నాయి. తనకు కొన్ని ముఖ్యమైన పనులు ఉన్నందువల్ల విచారణకు హాజరుకావడం లేదని ఆయన నుంచి వర్తమానం అందినట్టు దర్యాప్తు వర్గాలు తెలిపాయి. అయితే -మిగతా 2లో



## సింధు జలాల ఒప్పందం నిలిపివేతతో పాకిస్థాన్‌లో నీటి సంక్షోభం

**పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతిగా సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేసిన భారత్**
**పాకిస్థాన్‌లో నీటి సంక్షోభం**
**సింధు నదీ వ్యవస్థ నుంచి నీటి విడుదలలో 13.3 శాతం కోత**
**పాక్ పంజాబ్‌లో ఖరీఫ్ పంటలపై ప్రభావం**

(షణ్ముఖ వెలుగు,ఢిలీ, జూన్ 09)

ఒప్పందం పునఃపరిశీలించాలని కోరుతూ భారత్‌కు పాక్ నాలుగుసార్లు లేఖలు వర్షాకాలంలో వరద సమాచారం అందక పాక్‌కు ముంపు ముప్పు పెరిగే అవకాశం

-మిగతా 2లో



## ఇప్పటికీ వారిలో మార్పు లేదు... ఇక ఊరుకోను

మంత్రి నారా లోకేశ్

**నమ్మిన సిద్ధాంతం కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలన్న నారా లోకేశ్**
**ఆర్థిక సమస్యలున్నా సంక్షేమ కార్యక్రమాల్లో వెనక్కి తగ్గేదిలేదని వెల్లడి**
**సంక్షేమం, అభివృద్ధిని జోడెడ్ల బండిలా ముందుకు తీసుకెళతామని వ్యాఖ్యలు**
**పార్వతీపురం ఉత్తమ కార్యకర్తల సమావేశంలో లోకేశ్**

(షణ్ముఖ వెలుగు, అమరావతి, జూన్ 09)

తెలుగుదేశం పార్టీ కార్యకర్తలందరం ఒక కుటుంబం. కోటిమంది సభ్యులున్న కుటుంబం... కొన్నిసార్లు అనుకున్నవన్నీ జరగకపోవచ్చు... నమ్ముకున్న సిద్ధాంతం కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ అన్నారు. పార్వతీపురం సమీపంలోని చినబొండపల్లిలో టీడీపీ ఉత్తమ కార్యకర్తల సమావేశంలో లోకేశ్ మాట్లాడుతూ.... "ఇప్పటికీ కొందరు అధికారుల్లో మార్పు కన్పించడం లేదు, ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకుంటా, ఇక ఊరుకునేది లేదు... ఉద్దేశపూర్వకంగా టిడిపి కేడర్ ను ఇబ్బంది పెట్టేవారిపై కఠినంగా వ్యవహరిస్తా" అని స్పష్టం చేశారు.

**6 శాసనాలు నరనరాన ఎక్కించాలి**

యువగళం పాదయాత్ర -మిగతా 2లో



## 11 ఏళ్ల మోదీ పాలన.. ప్రజాసేవలకు స్వర్ణయుగం

(షణ్ముఖ వెలుగు,ఢిలీ,జూన్ 09)

ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ మూడోసారి బాధ్యతలు చేపట్టి సోమవారానికి ఏడాది పూర్తయింది. ఈ సందర్భంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా 'ఎక్స్' వేదికగా మోదీ పాలనపై ప్రశంసలు కురిపించారు. ప్రధాని మోదీ నేతృత్వంలోని 11 ఏళ్ల పాలనను.. ప్రజాసేవ పట్ల సంకల్పం, కృషి, అంకితభావంతో కూడిన



'స్వర్ణయుగం'గా అభివర్ణించారు. మోదీ మూడో హయాంలో మనదేశం స్వావలంబన వైపు వేగంగా పరుగులు తీస్తుందన్నారు."దేశ ప్రజల జీవితాల్లో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చి.. భారత్‌ను ప్రతి రంగంలోనూ నంబర్ వన్‌గా మార్చేందుకు ఈ ప్రయాణం కొనసాగుతోంది. ఆర్థిక పునరుద్ధరణ, సామాజిక న్యాయం, సాంస్కృతిక గౌరవం, జాతీయ భద్రతతో కొత్త శకాన్ని దేశం చూస్తోంది. బలమైన నాయకత్వం, దృఢమైన సంకల్పం, ప్రజాసేవ పట్ల తపన ఉంటే.. సుస్థిర పాలనను అందించొచ్చని మోదీ ప్రభుత్వం నిరూపించింది" అని అమిత్ షా కొనియాడారు. 2014లో మోదీ ప్రధాని బాధ్యతలు చేపట్టేనాటికి కేంద్ర ప్రభుత్వంలో ఎన్నో విధానపరమైన లోపాలు ఉన్నాయని అమిత్ షా గుర్తుచేశారు. కుంభకోణాలు తారస్థాయికి చేరాయని, ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిపోయిందని అప్పటి యూపీఏ సర్కారును విమర్శించారు. అస్తవ్యస్తమైన వ్యవస్థలను మోదీ సర్కారు -మిగతా 2లో

## 11 ఏళ్ల పాలనలో మహిళాభివృద్ధికే పెద్దపీట



(షణ్ముఖ వెలుగు,ఢిలీ,జూన్ 09)

తన నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం 11 ఏళ్ల పాలనలో మహిళాభివృద్ధికే పెద్దపీట వేసిందని ప్రధాని నరేంద్ర మోదీ 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. "సైన్స్, విద్య, క్రీడలు, అంకురార్పణ, సైనిక- తదితర అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తూ..మరింత మందికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు" అని మోదీ కొనియాడారు. మహిళా సాధికారతే లక్ష్యంగా ఉజ్వల యోజన, ముద్రా రుణాలు, పీఎం ఆవాస్ యోజన, బేటీ బచావో - బేటీ పడావో వంటి ఎన్నో సంక్షేమ పథకాలను భాజపా ప్రవేశపెట్టిందన్నారు. వరుసగా మూడోసారి మోదీ ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాదైన సందర్భంగా ఈ మేరకు ఆయన స్పందించారు.

## భారత్‌తో కలిసి పనిచేసేందుకు ఆసక్తిగా ఉన్నాం : జీఈ సీఈవో

(షణ్ముఖ వెలుగు,ఢిలీ,జూన్ 09)

భారత్ చేపట్టిన ఐదోతరం యుద్ధ విమానాల ప్రాజెక్టు కోసం ఇంజిన్లను తయారుచేసేందుకు తమ సంస్థ ఆసక్తిగా ఉన్నట్లు అమెరికాకు చెందిన జనరల్ ఎలక్ట్రిక్ సీఈవో లారీ కల్ప్ వెల్లడించారు. ఈ ప్రాజెక్టుతో పాటు ఆమ్కా (అడ్వాన్స్‌డ్ మీడియం కాంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్)కు ఇంజిన్లు అందించే కాంట్రాక్టు కోసం పోటీపడతామని పేర్కొన్నారు. పౌర, మిలిటరీ వైమానిక రంగ కార్యకలాపాల్లో భారత్‌ను ఓ ముఖ్యమైన వ్యూహాత్మక భాగస్వామిగా చూస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే తేజస్ మార్క్-1ఏ ఫైటర్ జెట్ కోసం ఎఫ్-404 ఇంజిన్ల సరఫరాను వేగవంతం చేస్తామని జీఈ సంస్థ చెప్పింది. వాస్తవానికి వీటి సరఫరాల్లో ఇప్పటికే చాలా జాప్యం నెలకొంది. భారత్ మొత్తం 99 ఇంజిన్లు ఆర్డర్ పెట్టగా.. మార్చి నాటికి కేవలం ఒకటి మాత్రమే అందించింది. అనుకున్న దానికంటే రెండేళ్లు జాప్యం జరిగింది. దీనిపై జనరల్ ఎలక్ట్రిక్ సీఈవో లారీ కల్ప్ మాట్లాడుతూ "విడిభాగాల సరఫరాలను పెంచేందుకు మా సప్లయర్స్‌తో కలిసి పనిచేస్తున్నాం. ఈ ఏడాది తొలి త్రైమాసికంతో పోలిస్తే.. ఏప్రిల్-మే నెలల్లో పురోగతి సాధించాము" అని ఓ ఆంగ్లపత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు. భారత్‌లో తమకు అనుకూల పరిస్థితులు ఏర్పడినప్పుడు వాణిజ్య విమానాల నిర్వహణ, మరమ్మతుల కేంద్రాన్ని ఏర్పాటుచేయాలని భావిస్తున్నట్లు వెల్లడించారు. వాస్తవానికి తేజస్ ఎంకే-1ఏ ప్రాజెక్టులో -మిగతా 2లో



## భద్రతా మండలిలో పాక్ మంకుపట్టు.. సభ్య దేశాల అసంతృప్తి



(షణ్ముఖ వెలుగు,ఢిలీ,జూన్ 09)

ఉగ్రవాదానికి చిరునామాగా ఉన్న పాకిస్థాన్‌కు ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో ఉగ్రవాద నిరోధక కమిటీ వైస్‌ఛైర్మన్ హోదాను కట్టబెట్టడం విమర్శలకు దారి తీస్తోంది. తాలిబన్ల ఆంక్షల కమిటీ బాధ్యతలను కూడా పాక్‌కు అప్పగించడంపై ప్రపంచ దేశాలు విస్మయం వ్యక్తం చేస్తున్నాయి. ఈ నిర్ణయాన్ని మిగిలిన సభ్య దేశాలు సైతం వ్యతిరేకిస్తున్నట్లు అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. జనవరిలోనే ఐరాస కమిటీల కేటాయింపు ప్రక్రియ జరగాల్సి ఉండగా కేవలం పాక్ డిమాండ్లపై ఏకాభిప్రాయం లేకపోవడంతోనే ఐదు నెలలు ఆలస్యమైందని తెలిపాయి. "పాకిస్థాన్ మంకుపట్టు, అహేతుక డిమాండ్లపై మండలిలోని ఇతర సభ్యులు విసిగిపోయారు. ఉగ్రవాదంపై భారత్‌ను లక్ష్యంగా చేసే పాక్ ప్రయత్నాలకు ఇతర సభ్యులు మద్దతు పలికేందుకు సిద్ధంగా లేరు. మండలి శాశ్వత సభ్య దేశాలు- చైనా, ఫ్రాన్స్, రష్యా, బ్రిటన్, అమెరికా ఏ కమిటీకీ నాయకత్వం వహించడానికి ఇష్టపడలేదు. పాక్‌కు కేటాయించిన స్థానం నామమాత్రమైనదే. కానీ.. తాలిబన్ ఆంక్షల కమిటీ పగ్గాలను దక్కించుకోవడం వల్ల ఇస్లామాబాద్, కాబుల్ మధ్య అభిప్రాయభేదాలు తగ్గేందుకు అవకాశం ఉంది" అని వివరించాయి. భద్రతామండలిలోని ఆంక్షల కమిటీ, తాలిబన్ కమిటీ, ఉగ్రవాద నిరోధక కమిటీల అధ్యక్ష పదవులను పాక్ డిమాండ్ చేసింది. తాలిబన్ కమిటీతో పాటు, ఉగ్రవాద నిరోధక కమిటీకి వైస్ ఛైర్మన్ హోదాలను భద్రతా మండలి ఇచ్చింది.

## మొదటి పేజీ తరువాయి

# ఒక్కొక్క కార్యాలయానికి రూ.10 లక్షలు ఇస్తాం

నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ యూనిట్లు స్వర్ణాంధ్ర విజన్ అమలుకు పటిష్టమైన పునాది వేస్తాయని, శాసనసభ్యులకు ప్రభుత్వపరంగా ప్రత్యేక కార్యాలయాల లోటును తీరుస్తాయని సీఎం పేర్కొన్నారు.

**యూనిట్ల నిర్మాణం - నిధులు**

ప్రతి నియోజకవర్గ విజన్ యాక్షన్ యూనిట్ నిర్వహణకు రూ.10 లక్షలు కేటాయిస్తున్నట్లు సీఎం ప్రకటించారు. ఎమ్మెల్యే అధ్యక్షతన, నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ కార్యనిర్వహణ ఉపాధ్యక్షులుగా ఈ యూనిట్లు పనిచేస్తాయి. జిల్లా నోడల్ ఆఫీసర్, ఒక విద్యావేత్త, ఒక యువ ప్రొఫెషనల్, గ్రామ/వార్డు సచివాలయాలకు చెందిన ఐదుగురు విజన్ స్టాఫ్ కలిపి మొత్తం తొమ్మిది మంది సభ్యులుంటారు. నియోజకవర్గ కేంద్రానికి చెందిన ఎంపీడీవో కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, ప్రజలను భాగస్వాములను చేయాలని ప్రజాప్రతినిధులకు సీఎం పిలుపునిచ్చారు.

**స్వర్ణాంధ్ర లక్ష్యాలు - జాతీయ దృక్పథం**

ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని, రెండేళ్లలో మూడో స్థానానికి చేరుకుంటుందని సీఎం చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. 'వికసిత్ భారత్-2047'కు అనుబంధంగా 'స్వర్ణాంధ్ర-2047' విజన్‌ను రూపొందించామని తెలిపారు. పేదరిక నిర్మూలన, యువతకు ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, నీటి భద్రత వంటి పది సూత్రాలతో కార్యాచరణ ఉంటుందన్నారు. ప్రపంచంలో అత్యధిక తలసరి ఆదాయం గల భారతీయుల్లో 30% తెలుగువారేనని, ఈ ప్రగతిని కొనసాగించాలన్నారు.

**అభివృద్ధి, సంక్షేమ హామీలు**

ఆగస్టు 15 నాటికి 15 లక్షల బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాలని, 'తల్లికి వందనం' ఈ నెలలోనే ప్రారంభించి, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామన్నారు. దీపం పథకం లబ్ధిదారులకు నేరుగా నగదు జమ చేస్తామన్నారు. పోలవరం 2027 నాటికి, అమరావతి 2028కి, భోగాపురం విమానాశ్రయం 2026 నాటికి పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. విశాఖ, విజయవాడల్లో మెట్రో రైళ్లు, విశాఖ రైల్వే జోన్, పోర్టులు, ఫిషింగ్ హార్బర్ల నిర్మాణాలు వేగవంతం చేస్తామన్నారు. ఆర్థిక ఇబ్బందులున్నా, కేంద్ర సహకారంతో అభివృద్ధి, సంక్షేమాన్ని సమర్థవంతంగా అమలు చేస్తామని భరోసా ఇచ్చారు. కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు 10 బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటున్నట్లు ప్రకటించగా సీఎం అభినందించారు.

## పిఠాపురంలో నిరుద్యోగులకు పవన్ కల్యాణ్ గుడ్ న్యూస్ ..

పెద్దవి చేస్తారన్నారు. తాము మాత్రం సమస్యలను ఎలా పరిష్కరించాలో ఆలోచిస్తామన్నారు.గత ప్రభుత్వ హయాంలో భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధిని దారి మళ్లించారని విమర్శించారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ద్వారా అమలు చేసే కార్యక్రమాలను పునరుద్ధరిస్తామని ఉప ముఖ్యమంత్రి పవన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణతేజ, కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.2 వేల కోట్ల కుంభకోణం.. విచారణకు మనీశ్ సిసోదియా గైర్హాజరు

మళ్లీ సమన్లు జారీ చేస్తామని ఏసీబీ అధికారులు వెల్లడించారు.ఈ కేసులో మనీశ్ సిసోదియాతో పాటు సత్యేందర్ జైన్‌ను కూడా ఏసీబీ విచారణకు పిలిచింది. శుక్రవారం జరిగిన విచారణకు జైన్ హాజరయ్యారు. జైన్‌ను అధికారులు 5 గంటల పాటు అధికారులు విచారించారు. అయితే, వాటికి తనకేమీ తెలియదంటూ సంబంధిత శాఖల అధికారులపై తోసేశారని అధికారులు తెలిపారు. అక్రమంగా ఆర్కిటెక్ట్‌లను నియమించిన అంశంపై ఆయన సమాధానాలు ఇవ్వలేదన్నారు. అందువల్ల జైన్‌ను మళ్లీ విచారణకు పిలిచే అవకాశం ఉందని తెలిపారు.

## సింధు జలాల ఒప్పందం నిలిపివేతతో పాకిస్థాన్‌లో నీటి సంక్షోభం

పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం భారత్ తీసుకున్న కఠిన నిర్ణయంతో పాకిస్థాన్ తీవ్ర నీటి సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. 1960 నాటి సింధు జలాల ఒప్పందాన్ని భారత్ నిలిపివేయడంతో, ఇప్పటికే నీటి కొరతతో అల్లాడుతున్న పాకిస్థాన్‌లోని పంజాబ్ ప్రావిన్స్‌కు సింధు నదీ వ్యవస్థ నుంచి అందే నీటిలో భారీగా కోత పడింది. జూన్ 5న సింధు బేసిన్ నుంచి పాక్ డ్యామ్‌లకు 1,24,500 క్యూసెక్కుల నీరు మాత్రమే విడుదలైందని, గత ఏడాది ఇదే సమయానికి ఇది సుమారు 1,44,000 క్యూసెక్కులుగా ఉందని పాకిస్థాన్ ఇండస్ రివర్ సిస్టమ్ అథారిటీ (ఐఆర్ఎస్ఏ) నివేదిక వెల్లడించింది. ఈ లెక్కన నీటి విడుదలలో ఏడాది ప్రాతిపదికన 13.3 శాతం తగ్గుదల నమోదైంది.ఈ నీటి కొరత ఖరీఫ్ పంటల సాగుపై తీవ్ర ప్రభావం చూపుతుందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాకిస్థాన్‌లోని సింధు నదీ వ్యవస్థకు అనుసంధానించిన నదులు, జలాశయాల్లో నీటి మట్టాలు గణనీయంగా తగ్గాయని, దీంతో అక్కడి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కేంద్ర జల సంఘం మాజీ ఛైర్మన్ ఏకే బజాజ్ తెలిపారు. సాధారణంగా జూన్ చివరి వారం లేదా జూలై మొదటి వారంలో పాక్ పంజాబ్‌కు రుతుపవనాలు చేరుకుంటాయని, అప్పటివరకు ఈ సంక్షోభం మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందని ఆయన అన్నారు.పహల్గామ్ ఉగ్రదాడిలో 26 మంది మరణించిన ఘటన అనంతరం భారత్ ఈ ఒప్పందాన్ని నిలిపివేసింది. సింధు జలాల ఒప్పందం ప్రకారం రావి, జీలం, సింధు నదులు పాకిస్థాన్‌కు కేటాయించబడినప్పటికీ, అవి భారత్ గుండా ప్రవహించి పాక్‌లోకి వెళతాయి. సట్లెజ్, బియాస్, చీనాబ్ నదులపై భారత్‌కు హక్కులున్నాయి. పశ్చిమ నదుల జలాలను కూడా పాక్‌కు నష్టం వాటిల్లకుండా వాడుకునే హక్కు భారత్‌కు ఉంది. ఒప్పందం నిలిపివేతతో పశ్చిమ నదుల ప్రవాహాన్ని భారత్ కొంతవరకు నియంత్రించగలుగుతోంది.అంతేకాకుండా, నదుల నీటిమట్టంపై భారత్ సమాచారం పంచుకోకపోవడంతో వర్షాకాలంలో పాకిస్థాన్‌కు వరద ముప్పు కూడా పెరిగిందని ఏకే బజాజ్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, సింధు జలాల ఒప్పందంపై తమ నిర్ణయాన్ని పునఃపరిశీలించాలని కోరుతూ పాకిస్థాన్ ఇప్పటికే నాలుగుసార్లు భారత్‌కు లేఖలు రాసింది. పాకిస్థాన్ జలవనరుల మంత్రిత్వ శాఖ కార్యదర్శి సయ్యద్ అలీ ముర్తాజా ఈ లేఖలను భారత జలశక్తి మంత్రిత్వ శాఖకు పంపగా, వాటిని విదేశాంగ శాఖకు పంపించారు. అయితే, పాకిస్థాన్ సరిహద్దు ఉగ్రవాదానికి మద్దతు ఇవ్వడం ఆపేంతవరకు ఈ నిర్ణయంలో ఎలాంటి మార్పు ఉండబోదని భారత్ స్పష్టం చేసింది.

## ఇప్పటికీ వారిలో మార్పు లేదు... ఇక ఊరుకోను

చేసినపుడు మీ ప్రాంతానికి రాలేకపోయా, విశాఖ వరకు వచ్చి ఆగిపోయాను. కుప్పం నుంచి ఇచ్ఛాపురం వరకు పాదయాత్రగా రావాలని భావించా, బాబుగారి అరెస్టు వల్ల ఆపాల్సి వచ్చింది. శంఖారావం కార్యక్రమంలో మీవద్దకు వచ్చా. జిల్లాకు వచ్చినపుడు ఉత్తమ కార్యకర్తలు, కార్యకర్తలను కలుస్తానని ఇచ్చిన హామీమేరకు మీ ముందు నిలబడుతున్నా. తెలుగుదేశం పార్టీ భవిష్యత్తును నిర్దేశిస్తూ ఆరుశాసనాలు ప్రకటించాం. తెలుగుజాతి విశ్వఖ్యాతి, అన్నదాత కు అండగా, యువగళం, స్త్రీశక్తి, సోషల్ రీఇంజనీరింగ్ %--% పేదల సేవలో, కార్యకర్తే అధినేత. ఒకటికి 10సార్లు మాట్లాడి ఈ శాసనాలు పెట్టాం. సామాన్య కార్యకర్త నుంచి పొలిట్ బ్యూరో వరకు ఇదే లైన్ నరనరాన ఎక్కించాలి.

**కార్యకర్తల ఆకాంక్షలమేరకు నేతలు పనిచేయాలి**

ఈరోజు మనం అధికారం పీఠంపై కూర్చోవడానికి కార్యకర్తలే కారణం. కార్యకర్తల ఆకాంక్షల నాయకులు పనిచేయాలి. నమ్ముకున్న సిద్ధాంతం కోసం కేడర్ కష్టపడాలి. సమస్యలుంటే మాట్లాడాలి, పోరాడాలి, సాధించాలి. తల్లికివందనం పథకం కింద త్వరలో ఒకేసారి తల్లుల ఖాతాలో డబ్బు వేస్తున్నాం. సంక్షేమంలో వెనకడుగు వేసేది లేదు. ఆగస్టు 15నుంచి మహిళలకు ఉచిత బస్సుసౌకర్యం కల్పిస్తున్నాం. గత అయిదేళ్ల విధ్వంసక పాలన వల్ల అన్నీ ఒకేసారి చేయాలంటే డబ్బు మనవద్ద లేదు. దశలవారీగా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసుకుంటూ ముందుకెళ్తున్నాం. గ్రామం, జోనల్, మండలం, జిల్లాస్థాయిల్లో ఎక్కడికక్కడే సమస్యలు పరిష్కరించాలి. సాధ్యం కాకపోతే మా దృష్టికి తేవాలి. పార్టీపై అలిగి ఇళ్లలో కూర్చుంటే రాష్ట్రానికి అన్యాయం చేసిన వారవుతారు.

**అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో లాగే ఉండాలి**

వైసీపీ అధినేత జగన్ ప్రతిపక్షంలో ఉన్నపుడు కూడా బెంగుళూరులో ప్యాలెస్ లో పడుకుంటారు. కార్యకర్తలను కలవరు. ఆయన ఇంటిముందు గేటు 30 అడుగులు కట్టారు. ఓడిపోయాక కార్యకర్తలు లోపలకు వెళ్లకుండా జైలుమాదిరి గేటు కట్టుకున్నాడు. కార్యకర్తలను కలవరు, వారు చెప్పింది వినరు. అధికారంలో ఉన్నా మనం ప్రతిపక్షంలో మాదిరి వ్యవహరించాలి. 10 నిర్ణయాల్లో 3 తప్పు అవుతాయి, సరిచేసుకుంటాం. ఇది మన ప్రభుత్వం, ప్రజాప్రభుత్వం, సంక్షేమం అభివృద్ధిని జోడెద్ల బండిలా ముందుకు తీసుకెళతాం. గత ప్రభుత్వంలో పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేసేందుకు చర్యలు తీసుకుంటాం. మీ భవిష్యత్తుకు నాది బాధ్యత. ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు, నీరు-చెట్టు పెండింగ్ బిల్లుల వివరాలిస్తే పార్టీ కార్యాలయం ద్వారా పరిష్కరిస్తాం" అని మంత్రి లోకేశ్ చెప్పారు. ఈ సమావేశంలో మంత్రి గుమ్మడి సంధ్యారాణి, ఎమ్మెల్యే బోనేల విజయచంద్ర, ఉత్తరాంధ్ర కోఆర్డినేటర్ దామచర్ల సత్య, గిరిజన కార్పొరేషన్ ఛైర్మన్ కిడారి శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## 11 ఏళ్ల మోదీ పాలన.. ప్రజాసేవలకు స్వర్ణయుగం

గాడిలో పెట్టిందని అన్నారు. 11 ఏళ్ల ఆయన పాలనలో దేశాభివృద్ధి వేగంగా పయనిస్తోందని అన్నారు.రైతులు, మహిళలు, దళితులు, అణగారిన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా విధానపరమైన నిర్ణయాలు తీసుకున్నారని కేంద్రమంత్రి తెలిపారు. బుజ్జగింపు రాజకీయాలకు బదులు.. సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్, సబ్‌కా ప్రయాస్ అనే నినాదంతో ముందుకు సాగుతున్నారని అన్నారు. జాతీయ భద్రతా విధానంలో కఠిన వైఖరి అవలంబిస్తున్నామని, జమ్ముకశ్మీర్, ఈశాన్య భారతంలో శాంతిని నెలకొల్పామని గుర్తుచేశారు. నక్సలిజం చివరి దశలో ఉందన్నారు. ఉగ్రవాదులు ఎక్కడ నక్కినా వదిలిపెట్టేదే లేదని 'ఆపరేషన్ సిందూర్'తో మోదీ సర్కారు స్పష్టమైన హెచ్చరికలు చేసిన విషయాన్ని ప్రస్తావించారు.

## భారత్‌తో కలిసి పనిచేసేందుకు ఆసక్తిగా ఉన్నాం : జీఈ సీఈవో

జరుగుతున్న జాప్యంపై ఇప్పటికే పలుమార్లు ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేశారు. ఉత్పాదక శక్తికి ఉన్న పరిమితుల వల్ల వైమానిక దళ, వాణిజ్య విమానాల డెలివరీల్లో జాప్యం చోటుచేసుకొంటోంది. ప్రస్తుతం జీఈ సంస్థ భారత్ విమానాల్లో 1,400 ఇంజిన్లను వాడుతుంది. వీటిల్లో చిన్న, పెద్ద విమానాలు ఉన్నాయి. భవిష్యత్తులో వీటి సంఖ్య 2,500కు చేరవచ్చు.

## యోగా చేయండి ఆరోగ్యంగా ఉండండి




**(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, జూన్ 9)**

11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగ వారోత్సవాల్లో భాగంగా కొండపి తహసీల్దార్ ఆఫీస్ నుంచి స్థానిక డిపో సెంటర్ వరకు యోగా చేయండి ఆరోగ్యంగా ఉండండి అంటూ యోగ ర్యాలీ నిర్వహించారు. ఈ నెల 21 విజయవాడలో జరిగే అంతర్జాతీయ యోగ సదస్సుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు రెండు కోట్ల మందితో యోగా కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ యోగా కార్యక్రమంలో పాల్గొనటానికి కొండపి మండలం నుంచి అధిక సంఖ్యలో ప్రజల పాల్గొనాలని ఎమ్మార్వో మురళి, ఎంపీడీవో రామాంజనేయులు పిలుపునిచ్చారు. ఈ ఎంఈఓ ,రెవెన్యూ, మండల పరిషత్, డ్వాక్రా, వెలుగు, సచివాలయ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

## కనిగిరిలో స్నేహహస్తం ఆధ్వర్యంలో ఉచిత భోజన వసతి







**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జూన్ 9)**

కనిగిరిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం రోజున స్నేహహస్తం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత భోజన వసతి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం ద్వారా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు, వారి బంధువులకు, నిరాశ్రయులకు, మతిస్థిమితం లేని వృద్ధులకు ఆహారం అందించారు. ట్రస్ట్ అధ్యక్షుడు సుధీర్ బాబు మాట్లాడుతూ ప్రతి సోమవారం అలాగే వారంలో మరో రోజు కూడా గర్భిణీలు, డయాలసిస్ చేయించుకునే కిడ్నీ వ్యాధిగ్రస్తులు, పేద ప్రజలకు మా వంతు సేవ అందిస్తామన్నారు. ఆకలితో ఉన్న పేదవారికి ఆహారం ఇవ్వడం మా బాధ్యతగా భావిస్తున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది శంకర్, స్నేహహస్తం సభ్యులు గౌస్, మోహన్ కుమార్ పాల్గొన్నారు.

# జగనన్న పోరుబాట విజయవంతం చేద్దాం

### పొగాకు రైతులకు అండగా జగనన్న పొదిలి పర్యటనను విజయవంతం చేద్దాం

### పార్టీ నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేసిన ఇంచార్జి దద్దాల





**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జూన్ 9)**

పొగాకు రైతులకు అండగా నిలిచేందుకు ఈనెల 11న పొదిలి రానున్న వైయస్ఆర్ సీపీ అధినేత, మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని వైయస్ఆర్ సీపీ కనిగిరి ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ పిలుపునిచ్చారు. స్థానిక వైయస్ఆర్ సీపీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన మండల నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఇంచార్జి దద్దాల నారాయణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో రైతులెవ్వరూ ఆనందంగా లేరన్నారు..ఒక్క పంటకు కూడా గిట్టుబాటు ధర లేక రైతులు ఆత్మహత్యలు చేసుకొనే పరిస్థితులు నెలకొన్నాయన్నారు..ముఖ్యంగా పొగాకు, మిరపకంది, వరి పండించిన రైతులు నష్టాలపాలై అప్పుల ఊబిలో కొట్టుమిట్టాడుతున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వంలో పొగాకు గరిష్టంగా రూ.360 పలికితే నేడు కూటమి ప్రభుత్వంలో రూ. 250 కూడా పలకటం గగనంగా ఉందని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వ పాలనలో రైతులకు తీరని అన్యాయం జరుగుతోందని ధ్వజమెత్తారు.. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిసి మార్క్ ఫెడ్ ను రంగంలోకి దించి పొగాకు కొనుగోలు చేయాలని, లేకుంటే రైతుల ఆగ్రహానికి గురి కావాల్సి వస్తుందని మండిపడ్డారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, సీనియర్ నాయకులు గాయం బలరామిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మడతల కస్తూరిరెడ్డి, గంగసాని హుస్సేన్‌రెడ్డి, పాలగుల్లు మల్లికార్జునరెడ్డి, యక్కంటి శ్రీనివాసులరెడ్డి, గజ్జల వెంకటరెడ్డి, కల్లూరి రామిరెడ్డి, గట్ల విజయభాస్కర్‌రెడ్డి, దుగ్గిరెడ్డి ప్రతాపరెడ్డి, గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, ఆవుల భాస్కర్‌రెడ్డి, సూరసాని మోహన్‌రెడ్డి, పోలక సిద్ధారెడ్డి, షేక్ జిలాని భాష, పిల్లి లక్ష్మీనారాయణరెడ్డి, భువనగిరి వెంకటయ్య, ఎలిక నారాయణ, గొబ్బిళ్ళ శ్రీనివాసులు, షేక్ చాంద్ బాష (బుజ్జి), ముల్లంగి శ్రీహరిరెడ్డి, యర్రంరెడ్డి మోహన్‌రెడ్డి, పరిమి వెంకట్రావుచౌదరి, కటికల వెంకటరత్నం, రాచపూడి మాణిక్యరావ్, గూడూరి అబ్రహం లింకన్, ఎర్రబల్లి దేవరాజు, షేక్ ఖాషిం షా, నాగమణి, సుస్మిత, షకీలా, రాధ, షేక్ నాగూర్ వలి, సానికొమ్ము మధుసూదన్‌రెడ్డి, బైరెడ్డి తిరుపతిరెడ్డి, దుగ్గిరెడ్డి జయరెడ్డి, పల్నాటి భాస్కర్‌రెడ్డి, సంగటి మహేంద్రరెడ్డి, పాతకొట్టు పిచ్చిరెడ్డి, కోటంశెట్టి మోహన్‌రావు, మూలే రాజశేఖర్‌రెడ్డి, భూమిరెడ్డి కొండారెడ్డి, నరాల కొండారెడ్డి, ఆదాము, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, దామిరెడ్డి నాగేంద్రరెడ్డి, ఎల్‌డి నరసింహారెడ్డి, మేకల మాల్యాద్రి యాదవ్ ,పడచూరి రమేష్ గౌడ్, శీలం సుదర్శన్,మేకల రాఘవ రాజు, బత్తుల మాలి , నాలి వెంకట రమణయ్య, అచ్చాల శ్రీనివాసుల రెడ్డి, సూరసానిచంద్రశేఖర్ రెడ్డి, పోలక రెడ్డి బాల మాల కొండారెడ్డి, వెంగళరావు గుప్తా, నరేష్ గుప్తా, ఎడవల్లి ప్రసాద్ రెడ్డి, గాలి నాగేశ్వరరావు, మూలే గోవింద్ రెడ్డి, తిరుపతిరెడ్డి, పులి రవి, బాల నరసారెడ్డి, పాలగొళ్ళు సూర్యనారాయణ రెడ్డి, కృష్ణారెడ్డి, కాకునూరి వెంకటేశ్వర్లు యాదవ్, ఆలా శివ యాదవ్, ఐజాక్, ఆదాం, వెంకట్రావు, షేక్ రహీం భాష , వేణుగోపాల్ రెడ్డి,బొట్టు శ్రీను, ప్రేమ కుమార్ పాలేటి, అత్యాల ఇషాక్, తాతపూడి నాని, ఓబుల్ రెడ్డి, కలికాయి నారాయణ గుంటక రమణారెడ్డి, ముద్దబాబు, మేకల వెంకటేశ్వర్లు యాదవ్, దమ్ము వెంకటయ్య, షేక్ మీరావాలి, పలుకూరి భాస్కర్, మిట్ట రమేష్ రెడ్డి, ఉమా శంకర్ రెడ్డి, గుడిమెట్ల నాగార్జున, షేక్ ఖాదర్ జిలాని ,మూలే మాల్యాద్రి రెడ్డి, నరసింహులు నాయుడు,షేక్ నాయబ, కొండంరాజు, గోన దానయ్య, తోడేటి నాగేశ్వరరావు యాదవ్,సిగ కృష్ణారావు, కాంచాని లక్ష్మీరెడ్డి,సిద్దు వెంకటరెడ్డి, వెంకట సుబ్బయ్య చౌదరి, పెరుగు ముసలయ్య యాదవ్, మాదాల శ్రీనివాసులు యాదవ్, మితికాల వెంకట్,పులి రామచంద్రారెడ్డి, ఇట్టెం కృష్ణ, మల్లెల వెలుగొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ చేతుల మీదుగా ప్రతిభ అవార్డు అందుకున్న పొదిలి శ్రీ వివేకానంద విద్యార్థిని షేక్ రబ్బానీ ముస్కాన్



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూన్ 9)**

రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులను ప్రోత్సహిస్తూ ప్రతి సంవత్సరం ఇచ్చే ప్రతిభ అవార్డును పొదిలి శ్రీ వివేకానంద జూనియర్ కళాశాల విద్యార్థిని పొదిలి మసీదు తోటకి చెందిన షేక్ రబ్బానీ ముస్కాన్ కలెక్టర్ తమీమ్ అన్సారియ చేతుల మీదుగా అందుకున్నారు. ఇంటర్ ఎంపీసీ గ్రూప్‌లో 1000 మార్కులకు గాను, 988 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో 4వ ర్యాంక్ సాధించినందున ఈ అవార్డుకు ఎంపిక అయ్యారు. సోమవారం ఒంగోలులో జరిగిన ప్రతిభ అవార్డుల ప్రదానోత్సవం కార్యక్రమంలో అవార్డ్ అందుకున్నారు. వారితో పాటు కళాశాల ప్రిన్సిపాల్ మేడా కుమార్ ప్రకాశం జిల్లా ఇంటర్ బోర్డ్ అధికారి ఆంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు రషీద్, పర్వీన్ బాబీ,కళాశాల యాజమాన్యం, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక
ప్రకాశం




## లక్ష్యాన్ని సాధించేవరకు
# కృషి చేయాలి

### జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జూన్ 9)

ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆ లక్ష్యాన్ని సాధించేవరకు పట్టువిడవకుండా కృషి చేసినట్లయితే అనుకున్నది సాధించిన వారు అవుతారని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. ఒంగోలు నగర పరిధిలోని పెళ్లూరులో గల సాయిబాబా సెంట్రల్ స్కూల్లో ఏర్పాటు చేసిన 'షైనింగ్ స్టార్స్' కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, ఒంగోలు, సంతనూతలపాడు ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్‌రావు, బిఎన్ విజయకుమార్, నగర మేయర్ గంగాడ సుజాత, ఎపి లైవ్ స్టాక్ డవలప్మెంట్ ఏజెన్సీ కార్పోరేషన్ చైర్మన్ షేక్ రియాజ్ లతో కలసి పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో 10వ తరగతి, ఇంటర్‌లో అత్యధిక మార్కులు సాధించిన 242 మంది పదో తరగతి విద్యార్థిని, విద్యార్థులను, 36 మంది ఇంటర్ విద్యార్థిని, విద్యార్థులను సత్కరించి, సర్టిఫికెట్, మెడల్ 20 వేల నగదు పురస్కారంను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ 'షైనింగ్ స్టార్స్' కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ప్రతి మండలం నుండి అత్యధిక మార్కులు పొందిన ఆరుమందిని ఎంపిక చేసి ఈ రోజు అవార్డు ప్రదానం చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో మొత్తం 242 మంది పదో తరగతి విద్యార్థినీ, విద్యార్థులు 36 మంది ఇంటర్మీడియట్ విద్యార్థినీ, విద్యార్థులను సత్కరించి, సర్టిఫికెట్, మెడల్ 20 వేల నగదు పురస్కారంను ప్రదానం చేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు.

ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆ లక్ష్య సాధనకు పట్టుదలతో కృషితో సాధన చేసినట్లయితే కచ్చితంగా ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని కలెక్టర్ సూచించారు. ప్రతి విద్యార్థి నిర్దేశించుకున్న లక్ష్యం సాధించేవరకు పట్టువిడవకుండా కృషి చేసినట్లయితే అనుకున్నది సాధించినవారౌతారన్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల సామర్థ్యాన్ని గుర్తించి వారి సామర్థ్యానికి అనుగుణంగా తమ పిల్లలను ప్రోత్సహించాలన్నారు. ప్రకాశం జిల్లాలో చదువుచున్న విద్యార్థులు బాగా చదువుకుని జిల్లాకు మంచి పేరు తీసుకురావడంతో పాటు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు., ఇటువంటి మంచి కార్యక్రమాలను నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు మాట్లాడుతూ (తరువాయి 4లో...)

## భావి భారత
# పౌరులుగా ఎదగాలి

### జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, జూన్ 9)

భావి భారత పౌరులుగా ఐఏఎస్, ఐపీఎస్, శాస్త్రవేత్తలు, వైద్యులు వంటి ఉన్నతమైన ఉద్యోగాలను సాధించే దిశగా విద్యార్థులు ఎదగాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. షైనింగ్ స్టార్ 2025 అవార్డుల ప్రదానోత్సవం సోమవారం స్థానిక సాయిరాం గార్డెన్స్ కన్వెన్షన్ హాల్ లో జరిగింది. ఇంటర్మీడియట్, పదో తరగతి విద్యలో అత్యధిక మార్కులు సాధించిన జిల్లా, మండల స్థాయిలోని విద్యార్థినీ, విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలను అందించారు. ప్రతిభావంతులైన పదో తరగతిలో 164 మంది విద్యార్థులు, ఇంటర్మీడియట్ లో 36 మంది విద్యార్థులను అధికారులు ఘనంగా సత్కరించారు. అమూల్యమైన విద్యార్థుల జీవితం చెడు వ్యసనాలతో పెడదోవ పట్టరాదని, ఉజ్వల భవిష్యత్తుకు బాటలు పడాలని కలెక్టర్ చెప్పారు. మీ అంకితభావం, సమర్పణ, దేశం, రాష్ట్రం అభివృద్ధిలో మున్ముందుకు నడిపించేలా ఉండాలన్నారు. భావి జీవితంలో ఉన్నత పదవులను అలంకరించే స్థాయికి ఎదగాలన్నారు. నేటి సమాజానికి దిక్సూచిలా మారాలని, ఆత్మాభిమానంతో ముందుకు వెళ్లాలన్నారు. తల్లిదండ్రుల కష్టాన్ని విద్యార్థులు గుర్తించాలి, క్రమశిక్షణతో కష్టపడి చదివితే మీ భవిష్యత్తును మీరే నిర్మించుకోవచ్చన్నారు. మాదకద్రవ్యాలు, గంజాయి వంటి చెడు వ్యసనాలతో ప్రలోభాలకు దరికావద్దన్నారు. నో డ్రగ్స్ బ్రో అనే నినాదంతో విద్యార్థులు మంచి సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలన్నారు. సమాచార యుగాన్ని అందిపుచ్చుకుంటూ, ఉన్నత శిఖరాలకు అధిరోహించాలన్నారు. (తరువాయి 4లో...)




## వినూత్న ఆలోచనల అమలు మీ చేతుల్లోనే
## అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో స్మార్ట్ వర్క్

### రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 9)

వినూత్న ఆలోచనలను అమలు చేసే అవకాశం మీ చేతుల్లోనే ఉందని, అధికారులు , ప్రజాప్రతినిధులు సమన్వయంతో స్మార్ట్ వర్క్ చేయటం ద్వారా నియోజకవర్గాలను అభివృద్ధి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పారు. నియోజకవర్గాలు, జిల్లాల అభివృద్ధికి విజన్ డాక్యుమెంట్ల రూపకల్పనపై సోమవారం అమరావతి సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రకాశం భవన్ నుంచి కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన రావు, మేయర్ గంగాడ సుజాత హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ పి-4, రాజధాని అమరావతి, పోలవరం, పరిశ్రమలు, ఎయిర్ పోర్టులు, ఫిషింగ్ హార్బర్ల నిర్మాణంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వకపోవడం, నిధుల మళ్లింపు వలన గత ప్రభుత్వంలో స్తంభించిన కేంద్ర ప్రభుత్వ పథకాలను స్ట్రీమ్ లైన్ చేశామని చెప్పారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ నమ్మకాన్ని నిలబెట్టుకునేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. స్థానిక అంశాలు, వనరులు, స్థితిగతులను పరిగణనలోకి తీసుకొని నియోజకవర్గాలు కూడా సమగ్రంగా అభివృద్ధి చెందేలా దృష్టి సారిచాల్సిన అవసరం ఉందన్నారు. ఈ దిశగానే ప్రజలను, ప్రజాప్రతినిధులను, ప్రైవేటు సంస్థలను, ఇతర ప్రముఖులను భాగస్వాములను చేస్తూ నియోజకవర్గాల అభివృద్ధి కోసం విజన్ డాక్యుమెంట్లు రూపొందించేలా దిశా నిర్దేశం చేసినట్లు తెలిపారు. పరిపాలనలో సాంకేతికతకు పెద్దపేట వేసామన్నారు. స్మార్ట్ వర్క్ చేస్తూ నియోజకవర్గాలు, జిల్లాలు సమగ్రంగా అభివృద్ధి చెందేలా సమన్వయంతో అధికారులు, ప్రజా ప్రతినిధులు 15% వృద్ధిరేటు లక్ష్యంగా కలిసి పని చేయాలని ముఖ్యమంత్రి చెప్పారు. తల్లికి వందనం కార్యక్రమాన్ని ఈ నెలలో ప్రారంభిస్తామని, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం రెండింటినీ సమతుల్యంగా తీసుకెళ్తామని, తలసరి ఆదాయాన్ని ప్రతి ఏడాది సమీక్షిస్తూ జిల్లాల అభివృద్ధికి నిర్దేశాలు మారుస్తామని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ సమావేశంలో డిఆర్ఓ చిన ఓబులేసు, ఒంగోలు ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, సిపిఓ వెంకటేశ్వర్లు, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు, లైవ్ కార్పొరేషన్ చైర్మన్ షేక్ రియాజ్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## రద్దయిన కార్మిక
# చట్టాలను పునరుద్ధరించాలి

- జర్నలిస్టుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి - కలెక్టరేట్ వద్ద ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ ధర్నా

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 9)




కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన కార్మిక చట్టాలలో వర్కింగ్ జర్నలిస్టులకు సంబంధించిన రెండు చట్టాలను పునరుద్ధరించాలని ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ నేతలు డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఒంగోలు కలెక్టరేట్ వద్ద జర్నలిస్టులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎస్‌కె చిన కరీముల్లా, దాసరి సునీల్ మాట్లాడుతూ కార్మిక చట్టాలను రద్దు చేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని నిరసిస్తూ ఆందోళన కార్యక్రమం నిర్వహించామన్నారు. రద్దయిన కార్మిక చట్టాలలో వర్కింగ్ జర్నలిస్టులకు సంబంధించిన రెండు చట్టాలు కూడా ఉన్నాయన్నారు. అవి వర్కింగ్ జర్నలిస్టుల చట్టం 1955, వేతన చెల్లింపు చట్టం 1958. అని తెలిపారు. వర్కింగ్ జర్నలిస్టుల వృత్తి ప్రమాణాలు కాపాడేందుకు, వేతనాల చెల్లింపుకు, ఇతర సదుపాయాలకు, వేతన బోర్డుల ఏర్పాటుకు సంబంధించిన అంశాలపై ఈ చట్టాలు వర్కింగ్ జర్నలిస్టులకు తోడ్పడతయన్నారు. ఈ చట్టాల రద్దుతో జర్నలిస్టుల వృత్తి ప్రమాణాలకు విఘాతం కలగడంతో పాటు వేతన చెల్లింపులకు సంబంధించిన అంశాలు ప్రస్తావనకు రాకుండా పోతాయన్నారు. ఇప్పటికే వర్కింగ్ జర్నలిస్టులు యాజమాన్యాల నుంచి చట్టబద్ధమైన రక్షణ లేకపోవడంతో అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు.. ఈ పరిస్థితులన్నింటినీ దృష్టిలో పెట్టుకొని వర్కింగ్ జర్నలిస్టుల కోసం ఉన్న ఈ రెండు చట్టాలను తిరిగి పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేశారు. మొత్తం మీడియాను ఒకే చట్ట పరిధిలోకి తెచ్చే విధంగా సరికొత్త చట్టాలు రూపొందించాల్సింది పోయి ఉన్న చట్టాలను రద్దు చేయడం ఎంత మాత్రం సరైన కాదన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేసిన కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేశారు. జిల్లా మాజీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు (తరువాయి 4లో...)

# మాజీ సిఎం జగన్ పర్యటనకు సర్వం సిద్ధం

### పొగాకు బోర్డును పరిశీలించిన వైసీపీ నేతలు
### హెలిప్యాడ్ వద్ద ఏర్పాట్లకు సూచనలు చేసిన సిఐ వెంకటేశ్వర్లు

(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూన్ 9)

పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరుతూ ఈ నెల 11వ తేదీన మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై ఎస్ జగన్మోహన్‌రెడ్డి పొదిలిలో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం జిల్లా పార్టీ అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, మాజీ మంత్రి ఆదిములపు సురేష్, మాజీ ఎమ్మెల్యేలు అన్నా వెంకట రాంబాబు, ఉడుముల శ్రీనివాసులరెడ్డిలు దర్శి రోడ్డులో ఏర్పాటు చేస్తున్న హెలిప్యాడ్ ప్రాంతాన్ని, పొగాకు వేలం కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పొదిలి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ వెంకటేశ్వర్లు హెలి ప్యాడ్ వద్ద తీసుకోవాల్సిన పలు జాగ్రత్తలు వైసీపీ నేతలకు సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బారికాడ్ల ఏర్పాటు పై నేతలతో సమాలోచనలు చేశారు. అనంతరం వైసీపీ నేతలు పొగాకు వేలం కేంద్రంలో రైతులతో మాట్లాడి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వారి నుంచి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు కుమారుడు అన్నా కృష్ణ చైతన్య, జిల్లా పార్టీ నాయకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, పంచాయతీ రాజ్ రాష్ట్ర వింగ్ కార్యదర్శి సానికొమ్ము శ్రీనివాస్‌రెడ్డి, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కెవి రమణారెడ్డి, మాజీ జడ్పీటిసి సభ్యులు వి సాయి రాజేశ్వరరావు, కంభం మాజీ ఏఎంసి ఛైర్మన్ వై వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి గొలమారి చెన్నారెడ్డి, మాజీ మండల కన్వీనర్ జి శ్రీనివాసులు, మండలపు శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



4

# లక్ష్యాన్ని సాధించేవరకు కృషి చేయాలి

ఈ రోజుల్లో చదువు అనేది చాల ముఖ్యమని, చదువుకుంటేనే భవిష్యత్ ఉంటుందన్న ఉద్దేశ్యంతో విద్యార్థులను ప్రోత్సహించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి మంచి కార్యక్రమాలను అమలు చేస్తున్నదన్నారు. నేడు కార్పోరేట్ స్కూల్స్ కు దీటుగా ప్రభుత్వ స్కూల్స్ ను ఆధునీకరించి అవసరమైన మౌలిక సదుపాయాలతో నాణ్యమైన విద్యను అందించేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటును అందిపుచ్చుకొని బాగా చదువుకుని జీవితంలో పైకి రావాలని సూచించారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయకుమార్ మాట్లాడుతూ మంచిగా చదువుచున్న విద్యార్థులను ప్రోత్సహించాలన్నదే 'షైనింగ్ స్టార్స్' కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమన్నారు. సామాజికంగా అభివృద్ధి సాధించాలంటే అది విద్య ద్వారానే సాధ్యమన్నారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలు జీవితంలో పైకి రావాలంటే చదువు ఒక్కటే దారని అన్నారు. కుటుంబంలో ఒకరు బాగా చదువుకుంటే ఆకుటుంబం బాగుపడుతుంది, తద్వారా సమాజం బాగుపడుతుందని అన్నారు. ప్రతి విద్యార్థి జీవితంలో ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని కృషి పట్టుదలతో పైకి వచ్చేందుకు కృషి చేయాలని ఆయన విద్యార్థులకు సూచించారు. నగర మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ బాగా చదువుకుంటున్న విద్యార్థులను ప్రోత్సహించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి కార్యక్రమాలని నిర్వహించడం జరుగుతుందన్నారు. తలరాత మార్చేది చదువు ఒక్కటేనని, నేడు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటును ప్రతి ఒక్కరూ అందిపుచ్చుకుని బాగా చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలు మా కంటే బాగా జీవించాలని అనుకుంటారని, ఆ తల్లిదండ్రుల కలలను సాకారం చేసేందుకు తమ వంతు కృషి చేయాలని మేయర్, విద్యార్థులకు సూచించారు. బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలన్న ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం అన్నీ చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు. ఎపి లైవ్ స్టాక్ డవలప్మెంట్ ఏజెన్సీ కార్పోరేషన్ చైర్మన్ షేక్ రియాజ్ మాట్లాడుతూ 'షైనింగ్ స్టార్స్' కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించడం ఎంతో సంతోషదాయకమన్నారు. రానున్న రోజుల్లో ప్రకాశం జిల్లా విద్యా రంగంలో ప్రధమ స్థానంలో నిలవాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు ఆస్తులు ఇవ్వకపోయినా పర్వాలేదు గాని, చదివించడం అనేది చాలా ముఖ్యమన్నారు. ఎందుకంటే డబ్బు, ఆస్తి ఈ రోజు వుంటుంది రేపు ఉండదు. అదే విద్య అనేది శాశ్వతంగా మన బిడ్డలకు అందించే ఆయు ధమని, తల్లిదండ్రులు తప్పనిసరిగా తమ పిల్లలు ఎంతవరకు చదువుకుంటే అంత వరకు చదివించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్య శాఖాధికారి కిరణ్ కుమార్, ఆర్ఐఓ సైమన్ విక్టర్, విద్యశాఖ అధికారులు, విద్యార్థినీ, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.
























# మాజీ సీఎం జగన్ పర్యటనకు సర్వం సిద్ధం









# భావి భారత పౌరులుగా ఎదగాలి

సినిమాలు, సామాజిక మాధ్యమాలు, మతసామరస్యాన్ని దెబ్బతీసే వ్యక్తులకు దూరంగా ఉండాలని ఉద్భోదించారు. విద్యార్థులకు వారి తల్లిదండ్రులే హీరోలు కావాలన్నారు. సమాజానికి ఉపయోగపడేలా మీ జీవితాలను తీర్చిదిద్దుకోవాలన్నారు. ఎనిమిదో తరగతిలో అత్యంత ప్రతిభ కనబరచడంతో ప్రభుత్వం నుంచి ఉపకార వేతనాన్ని పొందానని, ఇలాంటి గుర్తింపు రాలేదన్నారు. అయినప్పటికీ ఉపకారం వేతనం పొందిన స్ఫూర్తితోనే అంచెలంచెలుగా ఎదిగి, పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షల్లోనూ అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆంధ్రప్రదేశ్ టాపర్‌గా నిలిచానని, తన అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. విద్యార్థులను ప్రోత్సహించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి ప్రతిభా పురస్కారాలు, అవార్డులు ప్రదానం చేయడం అభినందనీయ మన్నారు. ప్రభుత్వం కల్పించే అవకాశాలతో ముందుకు సాగాలన్నారు. ఇష్టంతో కష్టపడి చదవండి, మీకు ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని బాపట్ల ఎమ్మెల్యేలు వేగేశన నరేంద్రవర్మ అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం రాష్ట్ర విద్యాశాఖ విశేషంగా కృషి చేస్తుందన్నారు. విద్యార్థులు బాగా చదువుకుంటే వారి జీవితాలకు, కుటుంబాలకు ఆర్థిక అభివృద్ధి బాటలు వేసుకున్నట్లేనని వివరించారు. విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను నిర్వహించడానికి ప్రభుత్వం ప్రణాళికతో ముందుకు వెళుతుందన్నారు. ఇందు కోసం విద్యా రంగంలో మార్పులు తెస్తూ, విద్యార్థులలో స్ఫూర్తి నింపడానికే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ షైనింగ్ స్టార్స్ అవార్డులు అందిస్తున్నారని చెప్పారు. విద్యార్థులకు మంచి భవిష్యత్తు కల్పించడానికి మంచి ప్రణాళికలతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు. ప్రతిభావంతులను వెలికి తీసి, సమాజం కోసం ప్రయోజకులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని చీరాల ఎమ్మెల్యే ఎం.మాలకొండయ్య చెప్పారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా బోధన అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పిల్లలే మీ సంపదగా భావించండి, బాగా చదివించండి మీ భవిష్యత్తు ఆర్థిక పరిస్థితి మారిపోతుందన్నారు. మీ పిల్లలకు మంచి ఉద్యోగాలు వస్తాయి, దీంతో సమాజంలోనూ మార్పు సాధ్యమన్నారు. భారత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాంను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ప్రతిభావంతులైన పిల్లలను ప్రోత్సహించడం ద్వారా సమాజానికి గొప్ప వ్యక్తులు వెలుగులోకి వస్తారనే ఉన్నత ఉద్దేశంతో షైనింగ్ స్టార్ అవార్డులను ప్రభుత్వం అందజేస్తుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పి గ్లోరియా, డీఈవో పురుషోత్తం, ఆర్ఐఓ ఆంజనేయులు, సమగ్ర శిక్ష అభియాన్ ఏపీసి నాగిరెడ్డి, ఆర్ఐఓ ఆంజనేయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.














# సాక్షి ఛానల్, ప్రతినిధులపై చర్యలు తీసుకోవాలి

## పోలీస్ స్టేషన్లో తెలుగు మహిళల ఫిర్యాదు



**(షణ్ముఖ వెలుగు, గుడ్లూరు, జూన్ 9)**

అమరావతి, అక్కడ మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన సాక్షి ఛానల్, ప్రతినిధులు, సీనియర్ జర్నలిస్టుపై చర్యలు తీసుకోవాలని గుడ్లూరు పోలీస్ స్టేషన్‌లో మండల తెలుగు మహిళల ఆధ్వర్యంలో గుడ్లూరు పోలీస్ స్టేషన్‌లో ఎస్సై వెంకట్రావుకు సోమవారం ఉదయం ఫిర్యాదు చేశారు. గత మూడు రోజుల క్రితం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అమరావతిని దేవతల రాజధానిగా వ్యాఖ్యానించారు. దీనిని జీర్ణించుకోలేని వైకాపా నేతలు, సాక్షి ఛానల్ లో డిబేట్ ను ఏర్పాటు చేసింది. ఈ డిబేట్ కార్యక్రమంలో సాక్షి ప్రతినిధి కొమ్మి శ్రీనివాసరావు , కృష్ణంరాజు అనే సీనియర్ జర్నలిస్ట్ అమరావతి దేవతల రాజధాని కాదు అది వేశ్యల రాజధాని అని అమరావతి మహిళపై అనుచిత వ్యాఖ్యలు చేశారు.అంతేగాక ఎయిడ్స్ పేషెంట్లు ఉన్న ప్రాంతం అమరావతి అని వ్యాఖ్యానించారు. ఇటువంటి అవమానకరమైన వ్యాఖ్యలు చేసిన సాక్షి ఛానల్ యాజమాన్యంపై ఇటువంటి చర్చను కొనసాగించిన కె.శ్రీనివాసరావును మాట్లాడిన జర్నలిస్ట్ కృష్ణంరాజుపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేయడం జరిగింది. భవిష్యత్తులో ఎవరూ కూడా మహిళలపై ఇలాంటి వ్యాఖ్యలు చేయకుండా ఉండే విధంగా కఠిన చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. మహిళలపై అసభ్య పదజాలంతో మాట్లాడిన వారిపై కోర్టులో పరువు నష్టం దావా వేసేందుకు కూడా వెనుకాడేది లేదని మహిళలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుడ్లూరు మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు జొన్నలగడ్డ రమణమ్మ, తల్లపనేని పార్వతి, సాదినేని రమాదేవి, దామా రాధ, జొన్నలగడ్డ పెంచలమ్మ, సాదినేని వరమ్మ , పోలినేని పద్మ, పోలిచర్ల సుజాత, పోలిచర్ల రామలక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# రద్దయిన కార్మిక చట్టాలను పునరుద్ధరించాలి



గొట్టిపాటి నాగేశ్వరరావు, ఎస్వీ బ్రహ్మం మాట్లాడుతూ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు అర్హులైన జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు ఇచ్చి ఇల్లు కట్టించాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని వారు కోరారు జర్నలిస్టులపై జరిగే దాడుల నిరోధించేందుకు అటాక్స్ కమిటీని ఏర్పాటు చేయాలన్నారు ఈ సమస్యలన్నీ ప్రభుత్వం సానుకూలంగా పరిష్కరించాలని లేకపోతే భవిష్యత్తు పోరాటాలకు సిద్ధమని వారు ధర్నా అనంతరం మీకోసం సమావేశ మందిరంలో సంయుక్త కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణను కలిసి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు బి భక్తవత్సలం, మాజీ అధ్యక్షుడు ఆర్వీ రాజశేఖర్ , జిల్లా ఉపాధ్యక్షుడు యు.రాజశేఖర్ కార్యదర్శి ఎస్కే ఖుషిధ, మీడియా కెమెరామెన్ అసోసియేషన్ అధ్యక్షులు వి నాగేశ్వరరావు, పి9 టీవీ మేనేజింగ్ డైరెక్టర్ పి.కిరణ్ కుమార్, ఏపీడబ్ల్యూజేఎఫ్ దర్శి నియోజకవర్గ కార్యదర్శి ఎం.బ్రహ్మయ్య, బైరపనేని శ్రీనివాసరావు, బాలాజీ కుమార్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

# కృష్ణంరాజు, కొమ్మినేని పై చర్యలు తీసుకోవాలి

## మహిళా నాయకురాలు రవణమ్మ




**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, జూన్ 9)**

యర్రగొండపాలెం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు వి రవణమ్మ అధ్యక్షతన సాక్షి జర్నలిస్ట్‌లు కృష్ణం రాజు, కొమ్మినేని శ్రీనివాస్ అమరావతి మహిళలపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ సాక్షి దినపత్రికను దహనం చేశారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్‌లో వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# విశాఖ ఉక్కు పై స్పష్టమైన హామీ వచ్చే వరకు పోరాటం

### అఖిలపక్ష కార్మిక సంఘాల నిర్ణయం




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 9)**

విశాఖ ఉక్కుపై రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ కానివ్వమని స్పష్టమైన హామీ వచ్చేంత వరకు పోరాటం కొనసాగిస్తామని అఖిలపక్ష కార్మిక సంఘాల నిర్ణయించాయి. సోమవారం విశాఖ ఉక్కును రక్షించుకోవాలని ఒంగోలులోని కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమానికి సిఐటియు జిల్లా కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు,ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, ఐఎఫ్టియు రాష్ట్ర కార్యదర్శి ఆర్ మోహన్ అధ్యక్షతన నిరసన కార్యక్రమం జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరు రంగారావు మాట్లాడుతూ విశాఖ కోసం అవసరమైతే మరల ప్రాణత్యాగాలు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విశాఖ ఉక్కుని రక్షిస్తాం ప్రైవేటీకరణ కానివ్వమని హామీ ఇచ్చేంతవరకు పోరాటం కొనసాగుతుందని చెప్పి రంగారావు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం చాప కింద నీరుల విశాఖ ఉక్కు ను నిర్వీర్యం చేయాలని ఉంది. ఐదువేల మంది కాంట్రాక్ట్ కార్మికులు తొలగించి మూడు మాసాల నుంచి వేతనాలు ఇవ్వకుండా ఉంది. అలానే విశాఖ ఉక్కుని సెయిల్‌లో విలీనం చేయాలని కోరారు.సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు మాట్లాడుతూ విశాఖ ఉక్కు పరిరక్షణకు 1553 రోజుల నుంచి నిరాహార దీక్షలు కొనసాగుతా ఉంటే ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం పోలీసులు ఉపయోగించి నిరాహార దీక్ష శిబిరాన్ని భగ్నం చేయటం దుర్మార్గం. ఒకపక్క కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ విధానాలు స్పీడుగా అమలు చేస్తా ఉంటే రాష్ట్ర ప్రభుత్వం దానికి వత్తాసు పలకటం సరైన చర్య కాదని సుబ్బారావు ఖండించారు. మరో ప్రక్క లేబర్ కోడ్స్ ని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నం చేస్తూ ఉంటే రాష్ట్ర ప్రభుత్వం దానికి సపోర్టుగా ఉండి ఎనిమిది గంటల పని దినాన్ని 10:00గా మార్చడం జరిగింది. జీవో ని విడుదల చేయడం జరిగింది. అలానే రాత్రిపూట మహిళల చేత పనిచేంచాలని చెప్పి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం జరిగింది. అలానే యూనియన్ పెట్టుకునే హక్కు లేకుండా పోతుంది.ఈ లేబర్ కోడ్స్ వలన పోయేటటువంటి పరిస్థితి వస్తా ఉంది. ఇలాంటి స్థితిలో ఉద్యోగులు కార్మికులు ప్రజలందరూ ఏకంగా విశాఖ ఉక్కుని రక్షించుకోవడానికి ప్రాణత్యాగాలు చేయాల్సిన అవసరం ఉందని సుబ్బారావు అన్నాడు.ఏఐయఫ్ టియు న్యూ జిల్లా కార్యదర్శి యం.యస్.సాయి మాట్లాడుతూ మిట్టల్ కంపెనీకి సౌకర్యాలు రాయితీలు కల్పిస్తూ విశాఖ ఉక్కుకి రక్షించడంలో కేంద్ర ప్రభుత్వం వివక్షత చూపుతుంది అని చెప్పి తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు పెండ్యాల హనుమంతరావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జివి కొండారెడ్డి ,శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ పి కల్పన, పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు రాజశేఖర్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు సిహెచ్ వినోద్, సిఐటియు నగర నాయకులు తంబి శ్రీనివాసులు, బి వి రావు, సిహెచ్ రాంబాబు, జి రమేష్, సయ్యద్ సలార్, సయ్యద్ మున్నా బాషా, తదితరులు పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్ల అరెస్ట్ పోలీసుల అదుపులో 9 మంది



**(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, జూన్ 9)**

జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు పేకాట స్థావరంపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నామని ఎస్ఐ ఎల్ సంపత్ కుమార్ తెలిపారు. పుల్లలచెరువు మండలం మానేపల్లి గ్రామ శివారులో పేకాట నిర్వహిస్తున్న స్థావరంపై ఎస్ఐ ఎల్. సంపత్ కుమార్ నేతృత్వంలో సిబ్బంది అరుణ్ కుమార్, వీరాంజనేయులు, నాగరాజు, శివనాగరాజులతో కలిసి ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడిలో 9 మంది జూదగాళ్లను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి రూ.10,150 నగదు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సంపత్ కుమార్ తెలిపారు. ప్రజలు చట్టవిరుద్ధమైన కార్యకలాపాలను కనిపెట్టి పోలీసులకు సమాచారం ఇవ్వాలని, ఎవరైనా అనుమానాస్పద కార్యకలాపాలు కనిపించినట్లయితే 112 నెంబర్‌కు ఫోన్ చేయాలని ఎస్ఐ తెలిపారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం వద్దు

### జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్

### పోలీస్ గ్రీవెన్స్‌కు 71 ఫిర్యాదులు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 9)**

ప్రజల నుంచి వచ్చే వివిధ రకాల ఫిర్యాదులను పరిష్కరించేందుకు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ , పోలీస్ అధికారులు ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం (మీ కోసం) నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదిదారులు స్వేచ్ఛాయుత వాతావరణంలో వారి లిఖితపూర్వక అర్జీలతో వారి సమస్యల గురించి ధైర్యంగా పోలీస్ అధికారులకు విన్నవించుకున్నారు. పోలీస్ అధికారులు ఫిర్యాదుదారులతో ముఖాముఖీగా మాట్లాడి వారి ఫిర్యాదుల పూర్వాపరాలను అడిగి తెలుసుకుని, వాటిని చట్టపరిధిలో త్వరితగతిన పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో అందిన ఆయా ఫిర్యాదులపై సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి వెంటనే చట్ట ప్రకారం విచారణ జరిపి బాధితులకు త్వరితగతిన న్యాయం అందించేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భర్త, అత్తారింటి వేధింపులు, చీటింగ్, జాబ్ ఫ్రాడ్, భూ వివాదాలు మరియు ఇతర సమస్యల గురించి ప్రజా ఫిర్యాదులు వచ్చాయి.

**వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని...**

తనకు, తన స్నేహితుడికి సాఫ్ట్‌వేర్ ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి ఒంగోలు పేర్నమిట్టకు చెందిన ఒక వ్యక్తి, మరో ఇద్దరు వ్యక్తులతో కలసి రూ.5,50,000 డబ్బులు తీసుకొని ఫేక్ ఆఫర్ లెటర్‌ను వారి యొక్క మెయిల్‌కు పంపి మోసం చేసినట్లు పొదిలి గ్రామానికి చెందిన ఒక బాధితుడు ఫిర్యాదు. తన ఇంటిని తనఖా పెట్టి ఒక ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీ వారి దగ్గర నుండి రూ.4,00,000 లోను తీసుకుని క్రమం తప్ప కుండా ప్రతి నెల ఈఎంఐ రూ.11,500 ఆ ఫైనాన్స్ కంపెనీకి సంబంధించిన వ్యక్తికి చెల్లిస్తున్నట్లు మరియు ఆ వ్యక్తి కంపెనీలో జాబ్ మానేసిన తర్వాత కూడా తమ వద్ద నుండి డబ్బులు తీసుకుని ఫైనాన్స్ వారికి చెల్లించకుండా మోసం చేశారని మద్రిపూడి మండలానికి చెందిన ఒక మహిళ ఫిర్యాదు. తాను ఓఎల్ఎక్స్‌లో ఆపిల్ వాచ్‌ను గుంటూరు చెందిన ఒక వ్యక్తి వద్ద రూ.19,000 కొనుగోలు చేసి, వాచ్‌ను తీసుకున్న తర్వాత ఆ వాచ్ రిపేర్‌లో ఉన్నదని తెలుసుకొని దానికి సంబంధించిన డాక్యుమెంట్స్ అడుగుతుంటే ఇవ్వటం లేదని ఒంగోలుకు చెందిన ఒక వ్యక్తి ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో మహిళ డిఎస్పీ రమణ కుమార్, సిసియస్ ఇన్‌స్పెక్టర్ జగదీష్, ఎస్సీ, ఎస్టీ సెల్ ఇన్‌స్పెక్టర్ దుర్గ ప్రసాద్, డీటీసి ఇన్‌స్పెక్టర్ షమీముల్లా, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్ఐ జనార్ధన్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.





## రిటైర్డ్ పోస్ట్ మాస్టర్ ధూళిపాళ్ల రమణమూర్తి కి ఘనంగా సన్మానం



### ప్రతి ఒక్కరూ సేవా దృక్పథం అలవర్చుకోవాలి

### ఎస్ఐ టి శ్రీరామ్

### వికలాంగుల కార్యాలయానికి వాటర్ కూలింగ్ మిషన్ బహుకరణ

**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జూన్ 9)**

ప్రతి ఒక్కరూ సేవ దృక్పథాన్ని అలవర్చుకోవాలని కనిగిరి ఎస్సై టి శ్రీరామ్ అన్నారు. సోమవారం వికలాంగుల హక్కుల వేదిక కార్యాలయం కు వాటర్ కూలర్ ఫ్రిడ్జ్ బహుకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్సై శ్రీరామ్ మాట్లాడుతూ కనిగిరి పోస్ట్ మాస్టర్ గా పని చేస్తూ పదవి విరమణ చేసిన ధూళిపాళ్ల రమణమూర్తి సేవా దృక్పథంతో వికలాంగుల హక్కుల వేదిక కార్యాలయంలో వాటర్ కూలర్ ఫ్రిడ్జ్ బహుకరిచడం అభినందనీయం అని ఆయన అన్నారు. రమణమూర్తి తన తండ్రి ధూళిపాళ్ల కృష్ణమూర్తి ధర్మపత్ని అనంతలక్ష్మి జ్ఞాపకార్థం వాటర్ కూలర్ ఫ్రిడ్జ్ బహుకరిచడం అభినందనీయమని ఎస్ఐ శ్రీరామ్ అన్నారు. ఉద్యోగిగా పదవి విరమణ చేయడం సహజమైనప్పటికీ ప్రభుత్వ ఉద్యోగిగా ప్రజలకు సేవ చేయడం జీవితంలో మర్చిపోలేని జ్ఞాపకాలు కానీ ఆయన అన్నారు. పదవి విరమణ తర్వాత శేషా జీవితాన్ని ప్రశాంతంగా గడపాలని ఆయన అన్నారు. కనిగిరి రిటైర్డ్ పోస్ట్ మాస్టర్ ధూళిపాళ్ల రమణమూర్తి తన తండ్రి కృష్ణమూర్తి ఈనాడు దినపత్రిక విలేకరిగా ప్రజలకు ఎంతో సేవ చేశారని ఆయన ఆశయాలతో తన కుమారుడు కనిగిరి పోస్టుమాస్టర్‌గా ధూళిపాళ్ల రమణ మూర్తి తన సర్వీస్‌లో ప్రజలకు సేవ చేశారని, వికలాంగుల హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు ధూళిపాళ్ల మల్లికార్జునరావు అన్నారు. వికలాంగుల హక్కుల వేదిక కార్యాలయంలో వాటర్ కూలర్ ఫ్రిడ్జ్ బహుకరిచడం అభినందనీయం అని మల్లికార్జున రావు అన్నారు. అనంతరం పదవి విరమణ చేసిన పోస్ట్ మాస్టర్ ధూళిపాళ్ల రమణమూర్తి ని కనిగిరి యస్ ఐ శ్రీరామ్, కనిగిరి ఎన్జీవో అసోసియేషన్ అధ్యక్షుడు పిల్లి రమణారెడ్డి, కనిగిరి బ్రాహ్మణ సంఘం నాయకులు ధూళిపాళ్ల వీరభద్రరావు, బ్రాహ్మణ సంఘం రాష్ట్ర సెక్రెటరీ సంగరాజు సాయి మనోజ్, సాధు చలపతిరావు, పోస్టల్ ఏజెంట్ సంగరాజు కృష్ణమూర్తి, పీసీ పల్లి డిప్యూటీ ఎంపీడీవో సింగంపల్లి రాంప్రసాద్, ప్రముఖ న్యాయవాది రామచంద్రుని కిషోర్, ధూళిపాళ్ల ప్రసాద్, లోక రమేష్ చంద్ర, సురభి కృష్ణమూర్తి, సురభి పవన్, అయినంపూడి చంద్రశేఖర్, గణపవరపు రవి ధూళిపాళ్ల వీరాంజనేయ ప్రసాద్, ప్రముఖ వ్యాపారవేత్త పైడిమర్రి శ్రీనివాసులు, పోస్టల్ సిబ్బంది జైపాల్, రాజేష్ చౌహాన్, వికలాంగుల హక్కుల వేదిక నాయకులు శ్రీరామ లక్ష్మి, నారపరెడ్డి శ్రీనివాసులురెడ్డి, వేముల మైనర్ బాబు, ప్రజా హక్కుల వేదిక నాయకులు బతుల సునీల్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం కనిగిరి యస్ఐ శ్రీరామ్‌ను వికలాంగుల హక్కుల వేదిక నాయకులు ఘనంగా సన్మానించారు.





## ఎరిక్షన్ బాబు ఆదేశాలతో పారిశుధ్య కార్మికుల సమస్యకు ఊరట

### జీతాలు పంపిణీ చేసిన ఎంపీడీవో





**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, జూన్ 9)**

యర్రగొండపాలెం మేజర్ పంచాయతీ పారిశుధ్య కార్మికుల వేతనాల సమస్యను తీర్చేందుకు యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ప్రత్యేక చొరవ తీసుకుని ఎంపీడీఓ శ్రీనివాసరావు కాంట్రాక్టర్ పేరం రమణారెడ్డితో కలిసి 54 మంది పారిశుధ్య కార్మికులకు ఒక నెల జీతం తక్షణ సాయంగా అందజేశారు. త్వరలోనే కార్మికులకు పూర్తి జీతం అందేలా చర్యలు తీసుకుంటామని ఎరిక్షన్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## సంబరాలకు సిద్ధం కండి ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జూన్ 9)**

సరిగ్గా ఏడాది క్రితం జూన్ 12వ తేదీన రాష్ట్రంలో రాక్షస పాలన పోయి ఎన్డీఏ కూటమి నేతృత్వంలోని ప్రభుత్వం ఏర్పడి నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా జూన్ 12న అనగా గురువారం ఉదయం 9 గంటలకు మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహిస్తున్నట్లు సోమవారం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. మార్కాపురం పట్టణంలోని తర్లుపాడు రోడ్డులో ఉన్న శ్రీ అల్లూరి పోలేరమ్మ తల్లి దేవస్థానం నుండి సప్తగిరి లాడ్జి సెంటర్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించబడుతుందన్నారు. ఈ బైక్ ర్యాలీకి మార్కాపురం పట్టణ, మార్కాపురం మండల, తర్లుపాడు, కొనకనమిట్ల, పొదిలి మండలం, పొదిలి పట్టణాల నుంచి ఎన్డీఏ కూటమిలోని తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీగా తమ బైకులతో తరలివచ్చి కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని ఎమ్మెల్యే కందుల కోరారు.

## ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్స్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి

**కనిగిరి డీఎస్పి సాయి ఈశ్వర్ యశ్వంత్‌కు వినతిపత్రం**
**కమర్షియల్ ప్రాజెక్టులుగా మారిన ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌లు**
**యువత జీవితాలను చిదిమేస్తున్న ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్**
**క్రికెట్ బెట్టింగ్ యాప్స్ వలలో చిక్కుకుంటున్న యువత**



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జూన్ 9)**

ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్స్ నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతల ప్రభాకర్ సోమవారం కనిగిరి డీఎస్పీ పి.సాయి ఈశ్వర్ యశ్వంత్‌కు స్థానిక డిఎస్పి కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పోతల ప్రభాకర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌లు కమర్షియల్ ప్రాజెక్టులుగా మారాయి అన్నారు. ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ యాప్స్ యువత జీవితాలను చిదిమేస్తున్నాయన్నారు. సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున బెట్టింగ్స్ యాప్స్ ను ప్రమోట్ చేయడంతోపాటు పెద్ద పెద్ద స్టార్ క్రికెటర్స్ సైతం ఈ బెట్టింగ్ యాప్స్ కు ప్రమోషన్స్ చేస్తుండడంతో వారి అభిమానులైన యువత ఈ బెట్టింగ్ యాప్స్ వలలో పడి వారి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఈ బెట్టింగ్స్ యాప్స్ వలన జరిగే నష్టాలపై యువతకు అవగాహన కల్పించాలని, అలాగే ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ లలో బెట్టింగ్స్ పెట్టి ప్రాణాలు కోల్పోయిన యువత కుటుంబాలకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలన్నారు. ఈ ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ యాప్స్‌పై అలాగే బెట్టింగ్ నిర్వహిస్తున్న వారిపైన కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. సానుకూలంగా స్పందించిన డిఎస్పీ ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్స్ నిర్వహిస్తున్న వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు మాచపల్లి పూర్ణ చంద్ర రాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సిహెచ్ పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంటరీకి శ్రీకారం

## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు






**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, జూన్ 9)**

రాష్ట్ర అభివృద్ధికి స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంటరీకి శ్రీకారం చుట్టామని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. సోమవారం అమరావతి సచివాలయం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్ని జిల్లాల స్వర్ణాంధ్ర 2047 డిస్ట్రిక్స్ విజన్ ప్లాన్ యూనిట్స్ లను వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో చారిత్రాత్మక ఘట్టానికి శ్రీకారం చుట్టబోతున్నట్లు ఆయన అన్నారు. 2047 నాటికి స్వాతంత్ర్యం వచ్చి 100 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వికసిత్ భారత్ 2.0ను అమలు చేయబోతున్నట్లు ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో పేదరికంలేని సమాజాన్ని నిర్మించడానికి ఆర్థిక అసమానతలు లేని సమాజాన్ని ఏర్పాటు చేయడానికి పీ4 పథకం ద్వారా చర్యలు తీసుకున్నట్లు ఆయన చెప్పారు. రాష్ట్రంలో ఇంధన వనరులను సమర్ధవంతంగా వినియోగించుకొని గ్రీన్ ఎనర్జీ ధరను తగ్గించుకోవడానికి చర్యలు తీసుకోబోతున్నట్లు ఆయన అన్నారు. రాష్ట్రంలోని 26 జిల్లాల్లో స్వర్ణాంధ్ర యాక్షన్ ప్లాన్ చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు సీఎం అన్నారు. రాష్ట్రం, జిల్లా, నియోజకవర్గం సచివాలయంతో అనుసంధానం చేసి అభివృద్ధి పనులు చేపడానికి చర్యలు తీసుకు పోతున్నట్లు అన్నారు. రాష్ట్రంలో 450 సేవలను ప్రజలకు వాట్సప్ గవర్నెన్స్ ద్వారా రాబోయే రెండు నెలల్లో అందుబాటులోకి రాబోతున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు, డిఆర్ఓ జి.గంగాధర్ గౌడ్, సిపిఓ శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, డీఎంహెచ్ఓ విజయమ్మ, గ్రామీణ నీటి సరఫరా శాఖ ఎస్.ఇ అనంత రాజు,ఆర్డీవో గ్లోరియా జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యోగా ద్వారా మానసిక, ఆరోగ్య లాభాలు ప్రతి ఒక్కరూ యోగా చేయడం అలవర్చుకోవాలి

## యర్రగొండపాలెం టీడీపీ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు





**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, జూన్ 9)**

యర్రగొండపాలెం పట్టణంలో యోగా వారోత్సవాలలో భాగంగా పట్టణంలోని బంగ్లా నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సెంటర్ నందు మానవహారం ఏర్పాటు చేశారు. ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ.. యోగా చేయడం ద్వారా మానసిక రుగ్మతలు తొలగుతాయని, ప్రజలంతా సంతోషంగా, ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ప్రతి ఒక్కరు యోగా చేయడం అలవరచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ లక్ష్యంతో యోగాంధ్ర దిశగా ప్రభుత్వం అడుగులు



## జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి

















**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, జూన్ 9)**

వికసిత్ భారత్ లక్ష్యంతో యోగాంధ్ర దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని భావన్నారాయణ స్వామి ఆలయం ఎదురుగా రథం బజారులో యోగాంధ్ర శిక్షణా కార్యక్రమం సోమవారం జరిగింది. కల్చరల్ ఆర్టిస్ట్ యూత్ గ్రూప్ అంశంపై నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ, జిల్లా అధికారులు, పట్టణ ప్రముఖులు ఉత్సాహంగా పాల్గొని యోగాసనాలు వేశారు. కేర్ నాచురోపతి వైద్య కళాశాల విద్యార్థుల విన్యాసాలు, యోగా ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. యోగాసనాలలో జాతీయ అవార్డు పొందిన జె పంగులూరు మండలం చందలూరు గ్రామం జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎన్.శృతి నిర్వహించిన యోగాసనాల ప్రదర్శన అందరిని అబ్బుర పరచడంతో పాటు స్ఫూర్తినింపాయి. అనంతరం పెద్ద ఎత్తున అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ కొనసాగింది. యోగా ప్రాధాన్యతను వివరిస్తూ మానవహారం నిర్వహించారు. ప్రజలు ఆరోగ్యంగా, సులక్షణంతో సుభిక్షంగా ఉండాలంటే యోగాను ప్రతి ఒక్కరి జీవితంలో భాగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. 2047 నాటికి స్వర్ణాంధ్ర దిశగా ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధిలోకి వెళ్తున్నట్టుగానే యోగాంధ్రలోనూ విజయాలు సాధించాలన్నారు. ఒక్కొక్క రోజు ఒక్కొక్క అంశాన్ని పరిగణనలోకి తీసుకుని యోగాంధ్ర కార్యక్రమాలను జయప్రదంగా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. సాంస్కృతిక రంగాన్ని యోగాలో మిళితం చేసి గొప్పగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. దైనందిన జీవితంలో మానసిక ఒత్తిడి నుంచి ఉపశమనం పొందాలంటే యోగాతోనే సాధ్యమన్నారు. యోగతోనే సంపూర్ణ ఆరోగ్యం, శరీర దృఢత్వం, మానసిక ఆనందాన్ని పొందవచ్చన్నారు. విశాఖపట్నంలో నిర్వహించే చారిత్రాత్మక కార్యక్రమంలో భాగంగానే ఈనెల 21వ తేదీన సూర్యలంక బీచ్ లో ఐదు వేల మందితో యోగా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. ఘనంగా నిర్వహించడానికి ప్రజలంతా సహకరించాలని కోరారు. మనిషి జీవితం చాలా అందమైనది. యోగాతో మంచి ఆరోగ్యానికి పునాది వేసుకోవాలని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ చెప్పారు. యోగా అంటే మన పూర్వీకులు కనిపెట్టిన ఒక గొప్ప ఆరోగ్య సూత్రమే, ఇప్పుడు దేశ సరిహద్దులు దాటి ఇతర దేశాలలోనూ యోగాను పాటిస్తున్నారని చెప్పారు. ప్రతిరోజు ఒక గంట ఇష్టంగా యోగా చేస్తే రక్త ప్రసరణ, గుండె, ఊపిరితిత్తుల పనితీరు, మరింత మెరుగు పడతాయన్నారు. 2047వ సంవత్సరానికి ఆరోగ్యకరం, సంపన్నమైన, సంతోషకర రాష్ట్రంగా ఎదగడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. యోగా ఒక మతానికి చెందినది కాదు, పూర్వీకులు మనకు ఇచ్చిన ఆస్తి, సంపదగా అభివర్ణించారు. ఈ నెల 21వ తేదీన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం గిన్నిస్ బుక్ లో నమోదయ్యే స్థాయిలో విశాఖపట్నంలో ఐదు లక్షల మందితో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. ఇందు కొరకు సూర్యలంక బీచ్ వద్ద అయిదు వేల మందితో యోగసనాల ప్రదర్శన ఉంటుందన్నారు. ఏకాగ్రతతో పని చేస్తే సత్ఫలితాలు వస్తాయని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్, ట్రైనర్ శైలజ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాకు 2 వేల 717 జీవిత భాగస్వామి పెన్షన్లు మంజూరు

## జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, జూన్ 9)**

ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకంలో భాగంగా జిల్లాకు 2 వేల 717 జీవిత భాగస్వామి పెన్షన్లు మంజూరయ్యాయని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్టీఆర్ భరోసా జీవిత భాగస్వామి పెన్షన్ల నగదును ఈనెల 12వ తేదీన లబ్ధిదారులకు అందజేయబడతాయని ఆయన తెలిపారు. పెన్షన్ కింద ఒక్కొక్కరికి 4 వేల రూపాయల చొప్పున అందించబడుతుందని ఆయన తెలిపారు. జిల్లాకు మంజూరైన జీవిత భాగస్వామి పెన్షన్లకు ఒక కోటి 8 లక్షల 68 వేల రూపాయలను ప్రభుత్వం మంజూరు చేసిందని ఆయన తెలిపారు. ఈ మొత్తమును ఈనెల 11వ తేదీ సాయంత్రం నాటికీ బ్యాంకుల నుండి ఉపసంహరించి అందుబాటులో ఉంచుకోవాలని ఆయా మండల ఎంపీడీవోలకు ఆయన తెలిపారు. పింఛన్ల పంపిణీలో సిబ్బంది ఎటువంటి అవకతవకలకు పాల్పడకుండా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

## జిల్లా రెవెన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్

**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జూన్ 9)**

ప్రజల సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్ అధికారులకు సూచించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో పిజిఆర్ఎస్ హాల్లో జిల్లా రెవెన్యూ అధికారి అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమం నిర్వహించారు. పిజిఆర్ఎస్ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితులు వినతి పత్రాల రూపంలో వారి సమస్యలను జిల్లా రెవెన్యూ అధికారిని కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో 135 అర్జీలు నమోదయ్యాయి. పిజిఆర్ఎస్‌లో నమోదైన ప్రతి అర్జీని పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ డివిజన్ అధికారి అధికారులకు సూచించారు. ఏప్రిల్ 1న పి4 కార్యక్రమంలో భాగంగా చిన్నగంజాం మండలం, కొత్తగొల్లపాలెం కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి విచ్చేసిన సందర్భంలో అక్కడ 5 కుటుంబాలు అడిగిన గ్యాస్ కనెక్షన్లకు సంబంధించి నేడు పిజిఆర్ఎస్ హాల్లో బాపట్ల, ఎల్‌పిజి అసోసియేషన్ ద్వారా ఆ 5 కుటుంబాలకు గ్యాస్ కనెక్షన్లు, గ్యాస్ స్టవ్ లు, రెగ్యులేటర్ , సిలిండర్ లను జిల్లా రెవెన్యూ అధికారి అందజేశారు. జిల్లాలో రెవెన్యూ శాఖలో పెండింగ్ ఉన్న కోర్టు కేసులకు వెంటనే కౌంటర్లు దాఖలు చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి వీక్షణ సమావేశం ద్వారా రెవెన్యూ డివిజన్ అధికారులకు మరియు తహసిల్దార్ లకు సూచించారు. కేసులకు కోర్టు తీర్పు వెలుబడిన వెంటనే వాటిని అమలు చేయాలని ఆయన తెలిపారు. 2023- 2024 సంవత్సరంనకు సంబంధించిన కోర్టు కేసుల్లో కౌంటర్ వేయని వాటికి 3 నెలల్లోపు కౌంటర్ దాఖలు చేయాలన్నారు. కౌంటల్ విషయంలో శ్రద్ధ వహించాలని అన్నారు. కౌంటర్లు సకాలంలో వేయని ఎడల వారిపై ఆలస్య రుసుమును కోర్టులు వసూలు చేస్తున్నాయని ఆయన తెలిపారు. రెవెన్యూ శాఖలో 109, ల్యాండ్ ఎక్విజేషన్ కు సంబంధించి 8, సర్వీసులు సంబంధించిన 4, సివిల్ సప్లై కి సంబంధించి 12 కేసులకు కౌంటర్లు దాఖలు చేయాలని ఆయన తెలిపారు. జిల్లాలో వివిధ శాఖల పరిధిలో కంటెంట్ కేసులు 30 ఉన్నాయని, వాటిలో 21 కేసులకు కౌంటర్ దాఖలు చేశారని, మిగిలిన 9 కేసులకు వెంటనే కౌంటర్ దాఖలు చేయాలని ఆయన తెలిపారు. దాఖలు చేసిన కౌంటర్లను ఏపీ ఓఎల్‌సిఎంఎస్ పోర్టల్‌లో నమోదు చేయాలని ఆయన తెలిపారు. హైకోర్టు సెలవుల అనంతరం ఈ కేసులపై రివ్యూ జరుగుతుందని తెలిపారు. కేసులకు సంబంధించి కౌంటర్లు, వకాల్తాలు దాఖలు చేయాలని ఆయన అధికారులకు సూచించారు. కోర్టు కేసుల పై జిల్లా కలెక్టర్ సమీక్షిస్తారని, కోర్టు కేసుల విషయంలో చర్యలు తీసుకోవాలని డి ఆర్ ఓ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, డిప్యూటీ కలెక్టర్ లవన్న, ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కొండపి ముద్దుబిడ్డకు ప్రతిభా పురస్కారం

## విద్యారంగంలో ప్రకాశిస్తున్న యోక్షిత కృష్ణశ్రీ



**(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, జూన్ 9)**

కొండపి మండలం విద్యారంగంలో గర్వించదగిన ఘనత సాధన జరిగింది. 2024-25 విద్యా సంవత్సరానికి గాను నిర్వహించిన పదవ తరగతి పరీక్షల్లో అత్యున్నత ప్రదర్శనతో రాష్ట్ర స్థాయిలో గౌరవించదగిన "ప్రతిభా అవార్డు" ని అందుకున్న ఘనత కొండేపి గ్రామానికి చెందిన కొండపి వెంకట యోక్షిత కృష్ణ శ్రీ కు దక్కింది. ఉప్పలపాడులోని పాపారావు పబ్లిక్ స్కూల్ కు చెందిన యోక్షిత కృష్ణశ్రీ మొత్తం 600 మార్కులకు గాను 596 మార్కులు సాధించి తమ స్కూల్ లోనే కాకుండా, మండలస్థాయిలోనూ అగ్రగామిగా నిలిచారు. ఈ ప్రావీణ్యాన్ని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఆమెను ప్రతిభాశాలి విద్యార్థిగా ఎంపికచేసి, ప్రతిభా పురస్కారాన్ని ప్రకటించింది. ఈ పురస్కారం కింద, ప్రశంసాపత్రంతో పాటు రూ20,000 నగదు బహుమతిని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీ యా, ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ ల చేతుల మీదుగా ఆమెకు సోమవారం ఒంగోలులో అందజేయడం జరిగింది. ఈ విజయంతో యోక్షిత కృష్ణశ్రీ కుటుంబంలో ఆనందం వెల్లివిరిసింది. తల్లిదండ్రులు రాము మరియు సునీత, కూతురు సాధించిన ప్రతిభను చూసి గర్వంతో కళు చెమర్చుకున్నారు. పాపారావు పబ్లిక్ స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు ఆమెకు అభినందనలు తెలియజేస్తూ, ఆమెను ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలిపారు. ఈ సందర్భంగా యోక్షిత కృష్ణశ్రీ మాట్లాడుతూ "ఈ విజయం నాకు మార్గదర్శనమిచ్చిన మా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అందరికి అంకితం. భవిష్యత్తులో వైద్యరంగంలో సేవలందించాలన్నది నా లక్ష్యం," అని ఆమె పేర్కొన్నారు. కొండపి గ్రామం మొత్తం ఈ వార్తను గర్వంగా చెప్పుకుంటోంది. చిన్న గ్రామం నుంచి గొప్ప లక్ష్యాల వైపు పయనిస్తున్న యోక్షిత కృష్ణశ్రీ కు ఇలాంటి పురస్కారాలు మరింత శక్తిని చేకూరుస్తాయనడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ ఘనత కొండపి మండలంలోని విద్యార్థులకు స్ఫూర్తిగా నిలిచేలా ఉంది. ప్రభుత్వం, పాఠశాలలూ, తల్లిదండ్రులూ కలిసి నూతన విద్యాభవిష్యత్తు నిర్మించగలమన్న నమ్మకాన్ని యోక్షిత కృష్ణశ్రీ విజయం మరోసారి రుజువు చేసింది.






# పీడీసీసీ బ్యాంకును గాడిలో పెట్టగల సమర్థవంతమైన చైర్మన్ డాక్టర్ కామేపల్లి

ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు
పిడిసిసి బ్యాంక్ చైర్మన్ కామేపల్లి సీతారామయ్య
ప్రమాణ స్వీకార కార్యక్రమంలో నూతన చైర్మన్‌ను అభినందించిన ఎమ్మెల్యే దామచర్ల, అభిమానులు, టీడీపీ పార్టీ శ్రేణులు









**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 9)**
క్రమశిక్షణకు, మంచి మనసుకు మారుపేరుగా నిలిచిన కామేపల్లి సీతారామయ్య పిడిసిసి బ్యాంకు చైర్మన్‌గా బ్యాంక్‌కు పూర్వ వైభవం తీసుకు వస్తారని ఎమ్మెల్యే దామచర్ల ఆకాంక్షించారు. ఇటీవల ప్రభుత్వం పీడీసీసీ బ్యాంక్ చైర్మన్‌గా కామేపల్లి సీతారామయ్యను నియమించింది. బ్యాంక్ చైర్మన్‌గా బాధ్యతలు తీసుకుంటున్న సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు ముఖ్యఅతిథిగా పాల్గొని నూతన చైర్మన్ సీతారామయ్యను అభినందించారు. ఒంగోలులోని బ్యాంకు కార్యాలయ సమావేశం హాల్లో పీడీసీసీ బ్యాంకు చైర్మన్‌గా సీతారామయ్యతో ప్రమాణ స్వీకారం చేశారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ఎంతో నమ్మకంతో సీతారామయ్య పనిచేశారని ఎమ్మెల్యే దామచర్ల తెలిపారు. ఒకవైపు హాస్పటల్ చూసుకుంటూ మరోవైపు పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారన్నారు. హాస్పిటల్‌కు పేదలు వస్తే వారికి అతి తక్కువ ఫీజుతో వైద్యం అందించారని తెలిపారు. ఎన్నికలు జరిగిన ప్రతిసారి కొత్తపట్నం మండలంలో తెలుగుదేశం పార్టీకి మైనస్ వచ్చేదని, అలాంటి చోట సీతారామయ్య బాధ్యతలు తీసుకొని గత ఎన్నికల్లో తనకు మంచి మెజార్టీ తీసుకువచ్చారని కొనియాడారు. ప్రస్తుతం పిడిసిసి బ్యాంక్ చైర్మన్ పదవి సీతారామయ్యకు ఒక పరీక్ష లాంటిదని, కచ్చితంగా మంచి అభివృద్ధిలోకి తీసుకువస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. బ్యాంక్ కార్యకలాపాల్లో ఎలాంటి రాజకీయ ఒత్తిడి ఉండదని దామచర్ల జనార్దన్ రావు భరోసా ఇచ్చారు. సలహా కావాలని అడిగితే తప్పితే తమ నుంచి ఎలాంటి జోక్యం ఉండదని స్పష్టం చేశారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలోని రైతులకు పిడిసిసి బ్యాంక్ ఎక్కువగా రుణాలు ఇచ్చేదని, గత కొంతకాలంగా బ్యాంకు ఇబ్బందుల్లో ఉందన్నారు. రైతులకు తిరిగి మంచి సాయం చేసే విధంగా డాక్టర్ సీతారామయ్య పీడీసీసీ బ్యాంక్‌ను అభివృద్ధిలోకి తీసుకువస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఏపీ లైవ్ స్టాక్ కార్పొరేషన్ చైర్మన్ షేక్ రియాజ్ మాట్లాడుతూ డాక్టర్ సీతారామయ్య తెలుగుదేశం పార్టీ కోసం ఎన్నికల్లో పడే కష్టాన్ని తాను ప్రత్యక్షంగా చూసినట్లు తెలిపారు. పార్టీ పట్ల విధేయత కనబరచడం ద్వారా పిడిసిసి బ్యాంకు చైర్మన్ పదవి వచ్చిందన్నారు. డాక్టర్ సీతారామయ్య భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ బ్యాంకులంటే లోన్లు గుర్తుకొస్తాయని, అలాంటి బ్యాంకులను అభివృద్ధిలోకి తీసుకురావాలంటే రికవరీలు చాలా ముఖ్యమన్నారు. కొన్ని బ్యాంకులు వందల కోట్ల రూపాయలు రుణాలు విరివిగా ఇస్తాయని, రైతులకు రుణాలు ఇచ్చే విషయంలో మెలికలు పెడుతూ ఉంటాయని తెలిపారు. పిడిసిసి బ్యాంకు చైర్మన్ డాక్టర్ సీతారామయ్య రైతులకు విరివిగా రుణాలు అందించి వారి మన్ననలు పొందుకోవాలనీ ఆకాంక్షించారు. కార్యక్రమంలో పిడిసిసి బ్యాంక్ మాజీ చైర్మన్ డాక్టర్ ఆలూరు ప్రభాకరరావు, డిప్యూటీ మేయర్ వేమూరి సూర్యనారాయణ, జనసేన నాయకులు కంది రవిశంకర్, బెజవాడ మురళీకృష్ణ, మహిళా నాయకులు రావుల పద్మజ, ఆర్ల వెంకటరత్నం టీడీపీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## రైతులకు అన్నదాత సుఖీభవ పథకం వెంటనే అమలు చేయాలి



**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, జూన్ 9)**
రైతులకు అన్నదాత సుఖీభవ పథకం వెంటనే అమలు చేయాలని సీపీఐ సీనియర్ నాయకులు టీసీహెచ్ చెన్నయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చెన్నయ్య మాట్లాడుతూ రైతులకు, భూమిలేని కౌలురైతులకు తక్షణమే" అన్నదాత సుఖీభవ పథకం" కింద పెట్టుబడిసాయం అందించాలన్నారు. 90 శాతం సబ్సిడీతో నాణ్యత కలిగిన అన్నిరకాల పంటల విత్తనాలు అందించాలన్నారు. ప్రతి ఏడాది పెరుగుతున్న సాగు ఖర్చులను దృష్టిలో పెట్టుకొని "స్కేల్ ఆఫ్ ఫైనాన్స్" పెంచి రూ. 5లక్షల వరకు పంట రుణాలు అందించాలన్నారు. గ్రామ సభలు నిర్వహించి భూ యజమాని ప్రమేయం లేకుండానే కౌలు రైతులకు గుర్తింపు కార్డులు జారీ చేయాలన్నారు. "రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా" నిబంధనల ప్రకారం రూ. 2 లక్షల వరకు ఎటువంటి హామీ లేని పంట రుణాలు కౌలు రైతులకు ఇవ్వాలన్నారు. కౌలు రైతుల రక్షణ, సంక్షేమం కోసం సమగ్రమైన నూతన కౌలు చట్టాన్ని తీసుకురావాలన్నారు. దశాబ్దాలుగా వినియోగంలో ఉన్న ప్రాజెక్టులు, రిజర్వాయర్లు. ప్రధాన కాలువలు, పంటకాల్వల మరమ్మతులకు ప్రభుత్వం తక్షణమే నిధులు కేటాయించి పనులు చేపట్టాలన్నారు. వరి తదితర పంటలకు ప్రక్క రాష్ట్రాలవలే మన రాష్ట్ర ప్రభుత్వం కూడా క్వింటాకు రూ. 500 బోనస్ చెల్లించాలన్నారు. సామాయల్ దిగుమతి సుంకాన్ని తగ్గించడాన్ని కేంద్ర ప్రభుత్వం పునః సమీక్షించాలి. ఫ్రూట్ జ్యూస్ పై కేంద్ర ప్రభుత్వం విధించిన 40శాతం జి.యస్.టి.ని. రద్దు చేయాలన్నారు. ఆయన వెంట సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, సీపీఐ మండల కార్యదర్శి మన్నె సాంబశివరావు, సహాయ కార్యదర్శి నక్కా తిరుపతయ్య, మొగిలి వెంకటేశ్వర్లు, రైతులు పాల్గొన్నారు.

## ప్రతిభ అవార్డు పొందిన విద్యార్థిని హాసిని



**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, జూన్ 9)**
యర్రగొండపాలెం మండలంలోని చైతన్య హైస్కూల్‌కు చెందిన విద్యార్థిని చేకూరి నాగ సాయి వెంకట హాసిని ప్రతిభా పురస్కారం అందుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పురస్కారాలలో భాగంగా తమ పాఠశాలలు చెందిన విద్యార్థిని హాసిని 582 మార్కులతో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పురస్కారం అందుకొనడం అభినందనీయం అంటూ పాఠశాల కరస్పాండెంట్ తాంబూర లక్ష్మీస్వరి తెలిపారు. సోమవారం ఒంగోలులో జరిగిన ప్రతిభా పురస్కారాలలో భాగంగా తమ పాఠశాల విద్యార్థిని హాసిని జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయకుమార్ ఆధ్వర్యంలో అవార్డు పొందడం హర్షణీయమన్నారు. ఈ సందర్భంగా అవార్డు పొందిన హాసినిని అభినందించారు.

## ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

**139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు**



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జూన్ 9)**
ఇండో సోలార్, భారత్ పెట్రోలియం పరిశ్రమలకు రెండు, మూడు రోజులలో నోటిఫికేషన్ వస్తున్నట్లుగా విశ్వసనీయ సమాచారం ఉన్నందున ప్రభుత్వం వెంటనే ఆ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని లేని ఎడల వేలాది మంది రైతులు, ప్రజలు తీవ్రమైన ఉద్యమ బాట పట్టవలసి వస్తుందని 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు ఒక ప్రకటనలో హెచ్చరించారు ఈ భారీ పరిశ్రమల వలన సుమారు 10 గ్రామాలు రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతారని పొల్యూషన్ ఏర్పడి రోగాల పాలై ప్రజల ఆరోగ్యాలు క్షీణిస్తాయని సస్యశ్యామలంగా రాష్ట్రంలోని ఉలవపాడు మామిడికాయలు అంటే ప్రత్యేకమైన గుర్తింపు ఉన్న మామిడి తోటలు సైతం పొల్యూషన్ వలన తీవ్రంగా నష్టం జరుగుతుందని ఉలవపాడు మండల పరిసర ప్రాంతాల ప్రజల అందరికీ కూడా పొల్యూషన్ వలన ఆరోగ్య సమస్యలు ఏర్పడ తాయని రాష్ట్ర ముఖ్యమంత్రి వెంటనే తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఈ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రత్యేకమైన దృష్టి పెట్టి పరిశ్రమలను పచ్చని పంట పొలాల్లో ఏర్పాటు చేయవద్దని ముఖ్యమంత్రి వద్ద డిమాండ్ చేయాలని నాగేశ్వరరావుకి విజ్ఞప్తి చేస్తున్నామని, అలా జరగని పక్షంలో ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని తెలిపారు. సూపర్ సిక్స్ పథకాల పేరుతో అధికారంలోకి వచ్చి పచ్చని పంట పొలాలను భారీ పారిశ్రామిక వేత్తలకు వేల ఎకరాలను కట్టబెట్టడం ఏమిటి అని ప్రశ్నించారు. ముఖ్యంగా అధికారంలో ఉన్న ప్రజాప్రతినిధులు, ప్రతిపక్ష పార్టీలో ఉన్న నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు ప్రజలకు మద్దతు ఇవ్వవలసినదిగా ఉద్యమానికి బాసటగా నిలవాల్సిందిగా శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. ప్రజల వ్యతిరేకతను అర్థం చేసుకోకుండా నోటిఫికేషన్ గానీ ఇస్తే ప్రజలు ఉద్యమానికి శ్రీకారం చుట్టుబోతున్నారని ఉద్యమాన్ని ఆపాలని చూస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని రైతుల మంచితనాన్ని అర్థం చేసుకోకుండా ఏకపక్షంగా ప్రజలకు వ్యతిరేకంగా పరిశ్రమలు గాని బలవంతంగా ఏర్పాటు చేయాలని చూస్తే ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని శ్రీనివాసులు తెలిపారు. రెండు, మూడు రోజుల్లో రానున్న నోటిఫికేషన్ నిలుపుదల చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు.

## మర్రిచెట్టు సంఘం గ్రామంలో నీటి కొరత తీర్చిన ఎమ్మెల్యే ఇంటూరి



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జూన్ 9)**
మండలంలోని కరేడు పంచాయతీ మర్రిచెట్టు సంఘం గ్రామంలో నీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు ఆదేశాల మేరకు మర్రిచెట్టు సంఘం



ఎస్టి కాలనీలో గత రెండు రోజుల నుంచి ట్యాంకర్లు పెట్టి తాగునీటిని అందించడం మొదలు పెట్టారు అలాగాయపాలెం టిడిపి నాయకులు కోమట్ల వెంకటరామిరెడ్డి, గుమ్మడి శీను, పిల్లేటి వెంకటరామిరెడ్డి, కోమట్ల శీను,గొట్టి రాములు. మనకి నిజంగా ఇలాంటి ఎమ్మెల్యే దొరకటం పూర్వ జన్మలో చేసుకున్న అదృష్టమని స్థానికులు అంటున్నారు. మర్రిశెట్టి సంఘంలో ఉన్న ఎస్టీలు బయట పనులు కెళ్ళి రాత్రిళ్లు 9 గంటలకి ఇంటికి వస్తే నీళ్లు లేక వాళ్ళు పిల్లలు పెద్దలు ఇబ్బందులు పడుతుంటారని స్థానికులు తెలిపారు. ఫోన్ చేయగానే స్పందించి వెంటనే తాగునీరు సరఫరా చేసినందుకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.

## పీ4 కార్యాచరణ ప్రణాళిక పై దిశా, నిర్దేశం




**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జూన్ 9)**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఇటీవల నిర్వహించిన పీ4 సర్వేలో అత్యంత వెనుకబడిన కుటుంబాలను 2040వ సంవత్సరం నాటికి ఏ రకంగా అభివృద్ధి పథంలో నడపాలో కార్యాచరణ ప్రణాళిక పై ఎమ్మెల్యేలకు, అధికారులకు దిశా నిర్దేశం చేశారు. మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి మార్కాపురం పట్టణంలోని సబ్ కలెక్టర్ వారి కార్యాలయంలో ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ మార్కాపురం నియోజకవర్గంలో పీ4 సర్వేలో అత్యంత వెనుకబడిన 7696 కుటుంబాలు ఉన్నాయని వారిని ఏ రకంగా అభివృద్ధి పదంలో నడపాలో కార్యచరణపై కసరత్తు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సబ్ కలెక్టర్, ఎమ్మార్వో ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పీ4 అభివృద్ధి పై కార్యాచరణ



**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, జూన్ 9)**
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఇటీవల నిర్వహించిన పి4 సర్వేలో అత్యంత వెనుకబడిన కుటుంబాలను 2040వ సంవత్సరం నాటికి ఏ రకంగా అభివృద్ధి పథంలో నడపాలో కార్యాచరణ ప్రణాళికపై టిడిపి ఇన్చార్జ్ గూడూరి ఏరిక్షన్ బాబు, అధికారులకు దిశా నిర్దేశం చేశారు. యర్రగొండపాలెం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ యర్రగొండపాలెం నియోజకవర్గంలో పీ4 సర్వేలో అత్యంత వెనుకబడిన కుటుంబాలు ఉన్నాయని, వారిని ఏ రకంగా అభివృద్ధి పథంలో నడపాలో కార్యచరణపై కసరత్తు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఎంపీడీవో శ్రీనివాసరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ముప్పా సురేష్ ఇంట్లో పోలీసుల సోదాలు





(షణ్ముఖ వెలుగు, నాగులుప్పలపాడు, జూన్ 9)

ఒంగోలు తాలూకా పోలీసుస్టేషన్ పరిధిలో గతంలో జరిగిన ముప్పవరపు వీరయ్య చౌదరి హత్య కేసుకు సంబంధించి సదరు కేసు విచారణ అధికారి ఉత్తర్వుల మేరకు నాగులుప్పలపాడు ఎస్ఐ షేక్ రజియా సుల్తానా బేగం తమ సిబ్బందితో కలిసి మధ్యవర్తుల ఆధ్వర్యంలో నాగులుప్పలపాడు మండల పరిధిలోని అమ్మనబ్రోలులోని ముప్పా సురేష్ ఇంట్లో సదరు ముప్పా సురేష్‌కి, మిగిలిన ముద్దాయిలకు సంబంధించి మనీ ట్రాన్సాక్షన్స్ గురించి, ఆధారాల గురించి, ఇతర ముఖ్యమైన పత్రాల కోసం సోదాలు నిర్వహించారు.

## పన్ను బకాయిలు లేవని నిర్ధారించుకుని ఆస్తులు కొనుగోలు చేసుకోవాలి

### నగరపాలక సంస్థ కమిషనర్ కోడూరు వెంకటేశ్వరరావు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 9)

నగరపాలక సంస్థ పరిధిలో ఆస్తులు రిజిస్టర్డ్ విక్రయం పొందినవారు నగరపాలక సంస్థ రికార్డులలో సదరు ఆస్తి తమ పేరు నమోదు చేయించుకునేందుకు వచ్చిన సందర్భంలో కొన్ని ఆస్తులపై నగరపాలక సంస్థకు ఆస్తిపన్ను, నీటి పన్ను బకాయిలు ఉన్నట్లు గమనించినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ కోడూరు వెంకటేశ్వరరావు తెలిపారు. నగరపాలక సంస్థ పరిధిలో ఏవైనా ఆస్తులు కొనుగోలు చేసుకున్న వారు సదరు ఆస్తికి సంబంధించి విక్రయదారుల పేరున నగరపాలక సంస్థ వారికి పన్ను బకాయిలు లేవని నిర్ధారించుకొని కొనుగోలు చేసుకోవాలని తెలిపారు. ఆస్తిపన్ను, నీటి కుళాయి బకాయిలు ఉన్న ఆస్తులను రిజిస్టర్డ్ విక్రయం పొందియున్ననూ నగరపాలక సంస్థ రికార్డులలో వారి పేరుకు బదిలీ చేయుటకు వీలుపడదని, బకాయి ఉన్న మొత్తములకు సదరు కొనుగోలు దారులు బాధ్యులు అవుతారని నగరపాలక సంస్థ కమిషనర్ కోడూరు వెంకటేశ్వరరావు ప్రకటనలో తెలిపారు.

## ఉపాధి హామీ పథకం ప్రారంభం





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జూన్ 9)

మండలంలోని కరేడు పంచాయతీ పరిధిలోని కరేడు చెరువులో కరేడు పంచాయతీ అన్ని గ్రామాల్లోని ఉపాధి హామీ కూలీలకు సోమవారం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ ఎన్.రమణ సీనియర్ మేటు కోమట్ల మహేష్ పాల్గొన్నారు.

# యోగాంధ్ర క్యాంపెయిన్‌లో ప్రజలను భాగస్వాములు చేయడమే లక్ష్యం

### జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా












(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 9)

జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలను యోగాంధ్ర క్యాంపెయిన్లో భాగంచేసే లక్ష్యంతో జిల్లా వ్యాప్తంగా సోమవారం యోగ ర్యాలీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. యోగాంధ్ర క్యాంపెయిన్‌లో భాగంగా సోమవారం ఒంగోలు కలెక్టరేట్ వద్ద ఏర్పాటు చేసిన యోగ ర్యాలీని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, ఒంగోలు, సంతనూతలపాడు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు, బిఎన్ విజయకుమార్, ఎపి పర్యటకాభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణలతో కలసి జెండా ఊపి ప్రారంభించి యోగ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ యోగ ర్యాలీ ఒంగోలు కలెక్టరేట్ వద్ద నుండి మినీ స్టేడియం వరకు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలను యోగాంధ్ర క్యాంపెయిన్ లో భాగం చేసే లక్ష్యంతో జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి సంవత్సరం జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుచున్నదన్నారు. ఈ సంవత్సరం జూన్ 21న వైజాగ్ లో జరిగే అంతర్జాతీయ యోగ కార్యక్రమంలో ప్రధానమంత్రి పాల్గొనుచున్న నేపథ్యంలో సుమారు 5 లక్షల మందితో వైజాగ్ లో యోగ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుం దన్నారు. అందులో భాగంగా గత నెల 21వ తేదీ నుండి యోగాంధ్ర క్యాంపెయిన్ ను నిర్వహించడం జరుగుచున్నదన్నారు. క్యాంపెయిన్‌లో భాగంగా ఈ రోజు గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు యోగ ర్యాలీలు జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ నెల 20వ తేదీన సుమారు 10 వేల మంది స్వయం సహాయక సంఘాల సభ్యులతో యోగ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అందరు కృషి చేయాలన్నారు. యోగాసనాల ద్వారా ప్రతినిత్యం ఆరోగ్యంగా కొత్త ఉత్తేజంతో ఆరోగ్యకరమైన జీవనం సాగించవచ్చన్నారు. ప్రతిరోజూ తమ దినచర్యలో యోగా, ధ్యానాన్ని భాగం చేసుకోవాలని సూచించారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు మాట్లాడుతూ, యోగా ఔన్నత్యాన్ని చాటిచెప్పేందుకు యోగాంధ్ర క్యాంపెయిన్ లో భాగంగా రోజుకొక కార్యక్రమంలో జిల్లాలో యోగ అవగాహన కార్యక్రమాలను జరుపుకోవడం జరుగుచున్నదన్నారు. ఈ సంవత్సరం జూన్ 21న వైజాగ్ లో జరిగే అంతర్జాతీయ యోగ కార్యక్రమంలో గౌరవ ప్రధానమంత్రి పాల్గొనుచున్నారని, ఈ యోగ కార్యక్రమంలో సుమారు 5 లక్షల మంది ప్రజలు పాల్గొనుచున్నారన్నారు. ఈ నెల 21వ తేదీన జరగనున్న అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని విజయవంతం చేయాలన్నారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయకుమార్ మాట్లాడుతూ యోగాసనాలతో ఒక్క శారీరక ఆరోగ్యమే కాకుండా మానసిక ఆరోగ్యమూ సొంతమవుతుందని పేర్కొన్నారు. యోగా ప్రాధాన్యతను, ఔన్నత్యాన్ని చాటిచెప్పేందుకు ప్రతి గ్రామం, పట్టణాల్లో యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. ఏపీ పర్యటకాభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ మాట్లాడుతూ యోగ పై ప్రజల్లో అవగాహన కల్పించడం, యోగ ప్రాధాన్యతను, అవసరాన్ని తెలియచేయడంలో భాగంగా జిల్లా లోని పర్యాటక ప్రదేశాల్లో, గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో యోగ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించడం జరుగుచున్నదన్నారు. జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలక్రిష్ణ మాట్లాడుతూ హెల్తీ ఆంధ్ర ప్రదేశ్లో భాగంగా ఈ రోజు ప్రతి గ్రామ సచివాలయ పరిధిలో, మండల కేంద్రంలో, జిల్లా కేంద్రంలో యోగ ర్యాలీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. యోగా ఆరోగ్యానికి మంచిదవుతుందని, యోగా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని సూచించారు. ఈ యోగ ర్యాలీ లో జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకటేశ్వర రావు, డిపిఓ వెంకట నాయుడు, మెప్మా పిడి శ్రీహరి, బిసి కార్పోరేషన్ ఈడి వెంకటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర రావు, జిల్లా వ్యవసాయ శాఖాధికారి శ్రీనివాసరావు, ఆయుష్ శాఖ ఆర్డిడి పద్మజాతి, సెట్నల్ సీఈఓ శ్రీమన్నారాయణ, యోగ సాధకులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టంగా అమలు చేయాలి

### నగదు బదిలీ ఆలోచన విరమించుకోవాలి

### వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 9)

ప్రజా పంపిణీలో నగదు బదిలీ ప్రవేశపెట్టాలన్న రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలను తక్షణమే విరమించుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు విజ్ఞప్తి చేశారు. స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో సోమవారం ఆ సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షుడు నేరుసుల వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ ప్రజాపంపిణీ వ్యవస్థను పటిష్టం చేయాలని, 2013 ఆహార భద్రత చట్టం ప్రకారం 14 రకాల నిత్యవసర వస్తువులు ప్రతి పేద కుటుంబానికి అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రస్తుతం అమల్లో ఉన్న వాహనం ద్వారా రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగించాలని, అలాగే రేషన్ షాపుల వద్ద కూడా నిత్యవసర సరుకులు అందించాలని ఆయన కోరారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ఇస్తున్న బియ్యం ఎవరూ తినడం లేదని, బ్లాక్ మార్కెట్ కు చేరుతున్నాయని, రేషన్ బియ్యం పక్కదారి పడుతున్నాయని దాన్ని సరి చేసేందుకు ఈ చర్యలు తీసుకుంటున్నట్టు ప్రభుత్వం చెప్పటం సిగ్గుచేటు అని అన్నారు. బియ్యం అక్రమ రవాణాను, బ్లాక్ మార్కెట్ ను అరికట్టడం చేతగాక ఇటువంటి కబుర్లు చెబుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారంలో ఏ పార్టీ ఉంటే వారి అనుయాయులు ఈ అక్రమ వ్యవహారంలో ఉంటున్నారని అన్నారు. వారే బియ్యాన్ని అక్రమ మార్గంలో సేకరించి మిల్లులో ఆడించి తిరిగి ప్రజలకు 50- 60 రూపాయలకు అమ్ముతున్నారని అన్నారు. ప్రభుత్వానికి చేతనైతే దీన్ని అరికట్టాలని ఆయన డిమాండ్ చేశారు. తినటానికి అనుకూలమైన సన్నబియ్యాన్ని రేషన్ షాపుల ద్వారా అందిస్తే ప్రజలందరూ తింటారని, ఈ అక్రమాలకు చెక్ పెట్టొచ్చని అన్నారు. ఆహార భద్రతా చట్టం పరిధిలో దేశంలో 85 కోట్ల మందికి పైగా ప్రజలు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా రేషన్, నిత్యవసర సరుకులు పొందే అవకాశం ఉందని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని నిర్వీర్యం చేసే విధంగా వ్యవహరిస్తున్నదని అన్నారు. గత సంవత్సరం బడ్జెట్లో 2,12,000 కోట్లు ఆహార భద్రత కు కేటాయించి, కేవలం 1 లక్ష 64 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారని అన్నారు. ఈ సంవత్సరం కేటాయింపులు 2 లక్షల కోట్లు మాత్రమే కేటాయించారని అందులో ఎంత కోత కోస్తారో చూడాలని అన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థను సక్రమంగా అమలు చేయడం ద్వారా రైతు నుండి ధాన్యాన్ని సేకరిస్తారు కాబట్టి, రైతుకు గిట్టుబాటు ధర, పేదలకు ఆహార భద్రత లభిస్తుందని అన్నారు. ఇప్పటివరకు వాహనాలు ద్వారా ఇస్తున్నందున రేషన్ షాపుకు దూరంలో ఉన్న, హ్యాబిటేషన్ గ్రామాల వారి ఇంటి వద్దనే సరుకులు తీసుకునే అవకాశం ఉండేదని, ఇప్పుడు వాటిని రద్దు చేసినందున పని మానుకొని షాపు వద్దకు రావాల్సిన పరిస్థితి ఏర్పడిందని, అందువలన రేషన్ వాహనాలు, రేషన్ షాపులు రెండు నడపాలని ఆయన కోరారు. నగదు బదిలీ అనేది ఆహార భద్రతకు చేటు కలిగిస్తుందని బదిలీ చేయబడిన నగదు ఆహారానికి గాక దుర్వినియోగానికి పోయే అవకాశం కూడా ఉంటుందని అన్నారు. ప్రభుత్వం ఈ ఆలోచనను విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం సీనియర్ నాయకులు జాలా అంజయ్య తదితరులు మాట్లాడారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కేజీ మస్తాన్, వెల్లంపల్లి ఆంజనేయులు, బడుగు వెంకటేశ్వర్లు, గుమ్మా బాలనాగయ్య, కే మాల్యాద్రి, ఉబ్బా వెంకటేశ్వర్లు, వై వీరనారాయణ, అంగలకుర్తి బ్రహ్మయ్య, పట్టపు ప్రకాశం, పారాబతిన శ్రీనివాసులు, కంకణాల వెంకటేశ్వర్లు, అన్నవరపు శేషారావు, బి జనార్ధన్, టి ఏడుకొండలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్జీటీ ఉపాధ్యాయులకు మాన్యువల్ కౌన్సిలింగ్ నిర్వహించాలి

### ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక డిమాండ్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 9)

రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక పిలువు మేరకు, ఎస్జీటీ ఉపాధ్యాయులకు మాన్యువల్ కౌన్సిలింగ్ నిర్వహించాలని కోరుతూ సోమవారం డీఈవో కార్యాలయం ఎదుట నిరాహార దీక్షలు ఉదయం 10.00 నుండి సాయంత్రం 5.00 వరకు యుటీఎఫ్ జిల్లా శాఖ అధ్యక్షుడు ఎస్కే అబ్దుల్ హై అధ్యక్షతన నిర్వహించారు. దీక్షా శిబిరంను ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.శ్రీనివాసులు ప్రారంభించారు. అధ్యక్షుడు ఎస్కే అబ్దుల్ హై మాట్లాడుచూ ప్రభుత్వ నిరంకుశ వైఖరి నశించాలని,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు. దీక్షా శిబిరంను ప్రారంభించిన ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.శ్రీనివాసులు మాట్లాడుచూ అధికారులు ఎస్జీటీ ఉపాధ్యాయులను బలవంతంగా వెబ్ కౌన్సిలింగ్‌లో పాల్గొనమని ఒత్తిడి చేస్తున్నారని, మాన్యువల్ కౌన్సిలింగ్ పెట్టాలని డిమాండ్ చేశారు. ఏపీటీఎఫ్ 1938 రాష్ట్ర కార్యదర్శి జీవీవీ కీర్తి మాట్లాడుచూ బదిలీల సీనియారిటీ జాబితాలో అనేక లోపాలు ఉన్నాయని, వాటిని సరి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో 50 మంది ఉపాధ్యాయులు దీక్షలో పాల్గొన్నారు. వీరికి మద్దతుగా 100 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు వాకా జనార్దన్ రెడ్డి, ఎస్టీయు జిల్లా అధ్యక్షుడు కె.ఎర్రయ్య, ఏపీటీఎఫ్ 1938 జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు బి.వెంకట రావు,ఎల్..లక్ష్మీ నారాయణ, ఏపీయుఎస్ జిల్లా అధ్యక్షులు మల్లికార్జున రావు,దిలీప్ చక్ర వర్తి, పీఆర్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.శ్రీనివాస రావు, బీటీఏ జిల్లా బాధ్యులు కుమార స్వామి, ఎస్టీయు నెల్లూరు జిల్లా అధ్యక్షులు అశోక్ బాబు, యుటీఎఫ్ జిల్లా కోశాధికారి చిన్న స్వామి,మహిళా నాయకురాలు జి.ఉమామహేశ్వరి, ఎస్కే బషీరున్నీ షా, తదితరులు పాల్గొన్నారు. సాయంత్రం 5.00 గంటలకు దీక్షలో పాల్గొన్న ఉపాధ్యాయులకు డి. శ్రీనివాసులు, ఏపీటీఎఫ్ ప్రధాన కార్యదర్శి నిమ్మ రసం ఇచ్చి దీక్ష విరమింప చేశారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# కొమ్మినేని, కృష్ణంరాజులపై చర్యలు తీసుకోవాలి

## ఒంగోలు తాలుకా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన టీడీపీ మహిళా నేతలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 9)

సాక్షి డిబేట్లో సీనియర్ పాత్రికేయులు విశ్లేషకులు కొమ్మినేని శ్రీనివాసరావు, జర్నలిస్టు కృష్ణంరాజు అమరావతి మహిళలు వేశ్యలని అవహేళనగా మాట్లాడారని, వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని సాక్షి పేపర్‌ను మూసివేయాలని డిమాండ్ చేస్తూ తెలుగుదేశం పార్టీ మహిళా నేతలు ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. సీఐ విజయ్ కృష్ణకు ఫిర్యాదు ఇచ్చిన అనంతరం తెలుగుదేశం పార్టీ ఒంగోలు పార్లమెంటు మహిళా అధ్యక్షురాలు రావుల పద్మజ మాట్లాడుతూ సాక్షి పేపర్, సాక్షి టీవీ ఒక అబద్ధాలతో మాట్లాడుతూ ఎప్పుడూ మహిళలని కించపరుస్తూ ఉంటున్నారని, అదే విధంగా గత రెండు రోజుల క్రితం జరిగిన డిబేట్లో అమరావతి మహిళలు వేశ్యలు అంటే ఉన్నతమైన రాజధాని కించపరుస్తూ 13 జిల్లాల మహిళలను కించపరిచినట్లులేనని, అందువలన సాక్షి పేపర్ యజమాని అయిన భారతీరెడ్డి పై కేసు నమోదు చేయాలని ఆమెను అరెస్ట్ చేయాలని వారు డిమాండ్ చేశారు. టిడిపి కార్యకర్త భారతిరెడ్డిని కించపరుస్తూ మాట్లాడారని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆనాడు అతనిపై కేసు పెట్టి అరెస్ట్ చేయడం జరిగిందని , ఇప్పుడు నిజంగా మీరు మహిళల పట్ల చిత్తశుద్ధి ఉంటే వెంటనే వీరిని అరెస్ట్ చేయించాలని అన్నారు. మహిళల పట్ల చిన్నచూపు మాట్లాడితే అవసరమైతే ప్రజలు చెప్పుతో కొడతారని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కార్యదర్శి బిరం అరుణ, మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆర్ల వెంకటరత్నం, నిడమనూరి పావని, రాయపాటి సీతమ్మ, నాలం నరసమ్మ, కామరాజు గడ్డ కుసుమకుమారి, లావణ్య, రమాదేవి, ఉప్పలపాటి నాగేంద్రం, కొక్కిలిగడ్డ లక్ష్మి, ఇతర తెలుగు మహిళలు పాల్గొన్నారు.







# వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైల్‌పై దాడి ఘటనలో అరెస్టు

ముగ్గురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

సీసీ ఫుటేజీ ద్వారా నిందితులను గుర్తింపు

నిందితులు ఓ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు

మీడియా సమావేశంలో

వివరాలు వెల్లడించిన రైల్వే పోలీసులు

రైల్వే ఆస్తులకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు

నెల్లూరు రైల్వే డీఎస్పీ మురళీధర్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 9)

తిరుపతి నుంచి హైదరాబాద్ వెళుతున్న వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైల్‌పై ముగ్గురు యువకులు రాళ్ల దాడి చేశారని వారిని అరెస్టు చేసి నెల్లూరు కోర్టుకు హాజరుపరుస్తున్నట్లు నెల్లూరు రైల్వే డీఎస్పీ మురళీధర్ తెలిపారు. నగరంలోని రైల్వే స్టేషన్ రైల్వే రక్షక దళం వద్ద ఏర్పాట చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్విజ్‌కాలేజీలో ఇంజనీరింగ్ చదువుతున్న ముగ్గురు యువకులు ఒంగోలు నగరంలో ఒక వైన్ షాపులో మద్యం బాటిల్స్ కొనుక్కొని ఆ ప్రాంతానికి వెళ్లి తాగి అక్కడ 5వ తేదీ సాయంత్రం 6 గంటల ప్రాంతంలో మద్యం మత్తులో ఈ రాళ్లు దాడి చేశారన్నారు. ఈ దాడిలో సీ5, సి8 భోగిల అద్దాలు పగలాయని అన్నారు. నిందితులను వందే భారత్ రైలు సీసీ ఫుటేజీ వైన్ షాపు ప్రాంతంలో సిసి ఫుటేజ్ ల ద్వారా నిందితులను కనుగొని వారిని ఆదివారం అదుపులోకి తీసుకున్నామన్నారు. నేర జరిగిన ప్రాంతానికి తీసుకు వెళ్లి విచారించగా నేరా- అంగీకరించారని అన్నారు. రైల్వే ఆస్తులకు ఎవరైనా భంగం కలిగిస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎవరైనా రైల్వే ఆస్తులను భంగం కలిగించడానికి ప్రయత్నం చేస్తే కచ్చితంగా రైల్వే యాక్టు కింద కేసులో నమోదు చేసి నెల్లూరు కోర్టుకి సమర్పిస్తారని అందువల్ల జాగ్రత్తలు వహించాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్పిఎఫ్ కొండయ్య, జీఆర్‌పీ ఇన్‌స్పెక్టర్ మౌలా షరీఫ్, ఎస్ఐ మధుసూదనరావు, రైల్వే జీఆర్‌పీ పోలీసులు ఉన్నారు.






# షూటింగ్‌లో క్విస్ విద్యార్థుల ప్రతిభ

## అండర్16లో ముగ్గురికి అండర్21లో ఒకరికి మెడల్

## అభినందించిన యాజమాన్యం





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 9)

ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాల, క్విస్ హై స్కూల్ విద్యార్థులు రైఫిల్ షూటింగ్‌లో జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచారు. రైఫిల్ ఇండియా ప్రకాశం జిల్లా వారు నిర్వహించిన పదిమీటర్ల ఎయిర్ రైఫిల్, ఎయిర్ పిస్టోల్ షూటింగ్‌లో సత్తాచాటారు. అండర్ - 16లో క్విస్ హైస్కూల్ కి చెందిన ఎస్. రీష్మ సాయి భ్రమర రెండో స్థానం కైవసం చేసుకోగా.. వి. నాగ రిషిత మూడో స్థానాన్ని కైవసం చేసుకుంది. అబ్బాయిల కేటగిరిలో బి. అవినాష్ రెడ్డి మూడో స్థానంలో నిలిచాడు. ఇక ఇదే పోటీల్లో అండర్ 21 - కేటగిరిలో క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ మూడో ఏడాది చదువుతున్న సురేందర్ మొదటి స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ సాధించాడు. వీరికి ఒంగోలు డీఎస్పీ కిశోర్ బాబు మెడల్స్, ప్రశంసపత్రాలు అందజేశారు. జిల్లా స్థాయిలో గెలుపొందిన వీరంతా రాష్ట్ర స్థాయి షూటింగ్ లో పోటీ పడనున్నారు. బహుమతులు సాధించిన వారిని అభినందించారు. మెడల్స్ సాధించిన విద్యార్థులను క్విస్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ శ్రీ గాయత్రి అభినందించారు. క్విస్ విద్యాసంస్థల్లో చదువుతో పాటు ఎన్ ఎస్ ఎస్, ఎన్ సీసీ లాంటి వాటికి కూడా ప్రత్యేక ప్రాధాన్యం ఉంటుందని వారు ఈసందర్భంగా అన్నారు. బహుమతులు సాధించిన విద్యార్థులకు క్విస్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు, క్విస్ హైస్కూల్ ప్రిన్సిపల్ కమలేశ్వరి, హెచ్ వోడీ డాక్టర్ సి. హెచ్. హిమబిందు, ఎస్ సీసీ సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

# చిన్నారులకు సమ్మర్ క్యాంప్ జీవిత పాఠాలు సమాప్తం

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జూన్ 9)

మార్కాపురం పట్టణంలోని స్థానిక అమ్మవారి శాలనందు మే 25వ తేదిన శ్రావణి హాస్పిటల్ అధినేత్రి డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ ఆర్థిక సహకారంతో యోగ గురుదేవులు వెంకటేశ్వర్లుచే ప్రారంభమైన వేసవి సెలవుల జీవిత పాఠాలు ఆదివారం సాయంత్రంతో ముగిసాయి. ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి శ్రావణి చారిటబుల్ ట్రస్ట్ అధినేత్రి డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ, ప్రముఖ కవి అన్నపరెడ్డి వీరారెడ్డి, డిఆర్‌యుసిసి మెంబర్ ఆర్కేజే నరసింహ ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. వేసవి సెలవులలో చిన్నారులకు యోగ మరియు సంస్కారం, విద్యను ఎలా అభ్యసించాలి, సమాజంపై ఎలా అవగాహన కలిగి ఉండాలి, నడక నడత ఎలా నేర్చుకోవాలి అనే అంశాలపై సుమారు 15 రోజులపాటు చిన్నారులకు వెంకటేశ్వర్లు గురూజీ సంబోధించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ వేసవి సెలవులలో విద్యార్థులకు మంచి కార్యక్రమం నిర్వహించారని, ఇటువంటి కార్యక్రమాలు మరెన్నో నిర్వహించి చిన్నారుల భవిష్యత్తును తీర్చిదిద్దాలని వెంకటేశ్వర్లు గురూజీని కోరారు. తల్లిదండ్రులు కూడా విద్యార్థుల నడవడికను గమనించాలని, కేవలం చదువు పైనే కాకుండా వారిని అర్థం చేసుకొని అర్థమయ్యే విధంగా విద్యార్థులకు వివరించాలని తల్లిదండ్రులకు సూచించారు. అనంతరం చిన్నారులకు చిరు బహుమతిగా అన్నపురెడ్డి వీరారెడ్డి విద్యార్థులకు భగవద్గీతను బహుమతులుగా అందించారు. అదేవిధంగా ముఖ్య అతిథులను గురూజీ దుశ్శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.





# అత్యంత వైభవంగా అంకాలమ్మ తిరుణాళ్ల

(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, జూన్ 9)

మండల పరిధిలోని దాసళ్ళపల్లి గ్రామంలో వెలసిన అంకాలమ్మ తల్లి తిరుణాళ్ల మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. తెల్లవారు జామున కొర్ల బండి ఊరేగింపు నిర్వహించారు .కుంకుమ బండ్లు ప్రదక్షణలతో అమ్మవారి మొక్కులు తీర్చుకున్నారు. సోమవారం ఉదయం 6 గంటల నుంచి అమ్మవారికి ప్రత్యేక పొంగలి కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం నాలుగు గంటలకు పూసుకోర బండ్లు, కుంకుమ బండ్లు ,మేళతాళాలుగా మంగళ వాయిద్యాలు తప్పెట్లతో గ్రామంలోని పురవీధుల నుంచి ఊరేగింపుగా వెళ్లడం జరిగింది. అంకాలమ్మ తల్లిని దర్శించుటకు విజయవాడ గుంటూరు, జిల్లాల నుంచి ప్రత్యేకంగా వచ్చారు. చిన్న భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు.



